



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక






హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 252, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 22 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### జేఈఈ మెయిన్ పరీక్ష విధానంలో కీలక మార్పు..
## 2025 నుంచి ఛాయిస్ ప్రశ్నలకు స్వస్తి!



హైదరాబాద్, : జేఈఈ మెయిన్ పరీక్షల విధానంలో మార్పులు చోటు చేసు కోనున్నాయి. కోవిడ్ సమయం లో తీసుకువచ్చిన ఐచ్ఛిక విధానికి స్వస్తి పలికింది. ఈ మేరకు గత మూ డేళ్ల నుంచి సెక్షన్ బీలో కొన సాగు తున్న ఛాయిస్‌ను ఎత్తివే స్తున్న ట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) నోటిఫికేషన్ జారీ చేసింది. మారిన పరీక్ష విధానం (ఎన్‌టీఏ) మెయిన్ 2025 నుంచి మిగతా..2లో

### అక్టోబరు 24, 25 తేదీల్లో
## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



- బంగాళాఖాతం-అండమాన్ సముద్రంలో అల్పపీడనం
- ఎల్లుండికి తుపానుగా మారుతుందన్న ఏపీఎస్డీఎంఏ
- అక్టోబరు 24 నాటికి ఒడిశా-బెంగాల్ తీరాలకు చేరువగా వస్తుందని వెల్లడి

## కౌండిన్య అభయారణ్యంలో చిరుత మృతి.. కారణం అదేనా?



- యాదమరి మండలం తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో అటవీశాఖ సిబ్బంది చిరుత మృతి చెందినట్లు గుర్తించింది
- అటవీశాఖ అధికారులు, పోలీసులు డీ కంపోజైన చిరుతకు మృతిపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు

### మత విద్వేషాలను రెచ్చగొడితే వదిలిపెట్టేది లేదు..
# సీఎం రేవంత్ మాస్ వార్నింగ్

- గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు
- ముందుగా పోలీసు అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు
- రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదు
- హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్‌ను ఉపయోగించాలి
- నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని పేర్కొన్నారు

హైదరాబాద్ : : : సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం నాడు పోలీసు అమర వీరుల మిగతా.. 2లో



### ఏపీలో కొత్త పథకాన్ని తెచ్చిన చంద్రబాబు...
# నెలకు రూ.30వేలు



2లో

- సంక్షేమానికి తక్కువ ప్రాధాన్యతే దక్కిందనేది చంద్రబాబు యోచన
- ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం 'చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం' తీసుకొచ్చారు
- ఉర్దూ మీడియం పాఠశాల్లో ఉర్దూ భాషా ఉపాధ్యాయులు, వాలంటీర్లను అందుబాటులోకి
- మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ ఈ పథకం అమలు చేసేందుకు ఇప్పటికే ఆమోదం తెలిపారు

### మూసీ పునరుజ్జీవానికి చంగ్‌చియాన్ నది స్ఫూర్తి.. మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్ సియోల్‌తో పోటీ పడటంలో తప్పేముంది

పక్షాళన తరువాత ప్రజలకు మూసీ నది అంటే ఏంటో చూపిస్తాం

హైదరాబాద్ : నగరంలో కాలుష్య కాసారంగా మారిన మూసీ నది పునరుజ్జీవానికి చంగ్‌చియాన్ నది గొప్ప స్ఫూర్తి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మూసీ పునరుజ్జీవంలో మిగతా..2లో

### జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియలేదు : అమిత్ షా



2లో

- దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో
- 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యం
- ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం పోరాడుతూనే ఉంటుందని షా

న్యూఢిల్లీ : దేశంలో ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

## రౌడీలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన చంద్రబాబు.. జగన్ పై విమర్శలు!

- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న చంద్రబాబు
- రాష్ట్ర ప్రగతిలో పోలీసులది కీలక పాత్ర అని వ్యాఖ్య
- రౌడీల తాట తీస్తామని హెచ్చరిక
- ప్రతి కేసును సవాల్ గా తీసుకుంటామన్న ముఖ్యమంత్రి
- జగన్ రూ. 12 కోట్లతో ఇంటికి కంచె వేసుకున్నారని మండిపాటు



అమరావతి : శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేరాలకు పాల్పడేవారికి అదే చివరి రోజు అవుతుందని రౌడీలను హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నక్సలిజంను ఉక్కుపాదంతో అణచివేశామని చెప్పారు.

### సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారు: షర్మిల



- వైఎస్సార్ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తెచ్చారన్న షర్మిల
- జగన్ రూ.3,500 కోట్లు పెండింగ్ లో పెట్టాడని ఆరోపణ
- ఆ నిధులను చంద్రబాబు విడుదల చేయాలంటూ షర్మిల

### అందరూ మీ నాన్నలా గొప్ప ఇంజినీర్‌లా ఉండలేరు కేటీఆర్.. కాంగ్రెస్ ఎంపీ కౌంటర్



2లో

- కాంగ్రెస్ నేతల సియోల్ టూర్ పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందిస్తూ కౌంటర్
- దేశంలోనే గొప్ప ఇంజనీర్ అయిన నీ అయ్య లెక్క అందరూ ఉండరు కేటీఆర్ అని విమర్శలు
- లక్షకోట్లతో కాళేశ్వరం డిజైన్ చేసి, 50 వేల కోట్లు కమీషన్ల రూపంలో మింగేసిన మీలా ఉండరు కదా అని ఎద్దేవా

# చెల్లెలు షర్మిలతో అన్న జగన్ రాజీ ఒప్పందం?



చివరకు ఒకరిని ఒకరు పలుకరించుకోనంతగా పరిస్థితులు మారాయి.

చెల్లెలు షర్మిలతో రాజీకి వచ్చినట్లుగా ఆంధ్రజ్యోతి కథనం తాజాగా వెల్లడి

వాస్తవానికి తన ఆస్తిలో కుమార్తె షర్మిలకు సమాన వాటా ఉండాలని వైఎస్ రాజశేఖరరెడ్డి

తన హక్కుల కోసం ఆమె ఒకరకంగా భారీ ధర్మ యుద్ధమే చేశారు

తాజాగా ఆయన ఆస్తుల పంపకానికి సంబంధించి చెల్లెలు షర్మిలతో రాజీ

అమరావతి : తెలుగు మీడియాలో సంచలన కథనాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే దిన పత్రికల్లో ఆంధ్రజ్యోతి ముందు ఉం టుం దన్న విషయం తెలిసిందే. ఈ రోజు ఆ మీడ యా హౌస్ నుంచి ఒక సంచలన కథనం తెర మీదకు వచ్చింది. మిగతా..2లో

### చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, బాలకృష్ణలపై రోజా విమర్శలు



రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయన్న రోజా

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం భరోసా ఇవ్వలేకపోతోందని విమర్శ

షూటింగులు చేసుకునే వారికి రాజకీయాలు ఎందుకని ప్రశ్న

## జేఈఈ మెయిన్ పరీక్ష విధానంలో కీలక మార్పు..
# 2025 నుంచి ఛాయిస్ ప్రశ్నలకు స్వస్తి!

మొదటి పేజి తరువాయి

అమలులోకి రానుంది. విద్యార్థులు ఏ ప్రశ్నలను రాయాలనుకుంటారో వాటినే ఎంచుకోగలిగేలా మునుపటి ఫార్మాట్‌లోకి మారనుంది. ముఖ్యంగా సెక్షన్ %దీ%లోని అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. సాధారణంగా జేఈఈ మెయిన్‌లో మొత్తం 75 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో దానికి 4 మార్కుల చొప్పున మొత్తం 300 మార్కులకు ప్రశ్నపత్రం ఇచ్చేవారు. గణితం, భౌతిక, రసాయన శాస్త్రం సబ్జెక్టుల నుంచి 25 చొప్పున ప్రశ్నలు ఉండేవి. అయితే కొవిడ్ నేపథ్యంలో విద్యార్థులకు వెసులుబాటు కల్పించేందుకే ప్రతి సబ్జెక్టులో ఛాయిస్ ప్రశ్నలు ఇవ్వడం ప్రారంభించారు. జేఈఈ మెయిన్ 2021 నుంచి ఒక్కో సబ్జెక్టులో 30 చొప్పున మొత్తం 90 ప్రశ్నలు ఇచ్చేవారు. ప్రతి సబ్జెక్టులో ఏ, బీ సెక్షన్లు ఉండేవి. సెక్షన్ ఏలో 20 ప్రశ్నలకు మొత్తం జవాబులు రాయాల్సి ఉంటుంది. అయితే సెక్షన్ బీలో మాత్రం 10 ప్రశ్నలు ఇచ్చి వాటిల్లో 5 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించేలా ఛాయిస్ ఇస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఉపశమన చర్యగా ఈ సౌలభ్యాగా ఈ సౌలన్ని ప్రవేశపెట్టారు. 2025 నుంచి ఈ సదుపాయాన్ని తొలగించనున్నారు. ఈ మేరకు 2025 నుంచి ఈ ఎంపిక అందుబాటులో ఉండదని %చీూ% స్పష్టం చేసింది. బదులుగా, మునుపటి విధానం మళ్లీ అమలులోకి వస్తుంది. అంటే సెక్షన్ %దీ%లో ఒక్కో సబ్జెక్టుకు 5 తప్పనిసరి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవల్సి ఉంటుంది. కాగా జేఈఈ మెయిన్‌లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న 32 ఎన్ఐటీల్లో బీటెక్ సీట్లు భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే.

## అక్టోబరు 24, 25 తేదీల్లో
# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

అమరావతి : తూర్పు మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్రంలో ఇవాళ తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రేపటికి వాయుగుండంగా మారుతుందని, అక్టోబరు 23 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని వివరించింది. ఈ తుపాను వాయవ్య దిశగా పయనిస్తుందని, అక్టోబరు 24 ఉదయం ఒడిశా-బెంగాల్ తీరాలకు అనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. దీని ప్రభావంతో అక్టోబరు 24, 25 తేదీల్లో ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడనం కారణంగా సముద్రం అలజడిగా ఉంటుందని... అక్టోబరు 22 నుంచి 25 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, సముద్రంలో ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి చేరుకోవాలని ఏపీఎస్డీఎంఏ స్పష్టం చేసింది. ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

# కౌండిన్య అభయారణ్యంలో చిరుత మృతి.. కారణం అదేనా?

అమరావతి : చిత్తూరు జిల్లాలోని కౌదన్య అభయారణ్యంలో చిరుత మృతి చెందింది. యాదమరి మండలం తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో అటవీశాఖ సిబ్బంది చిరుత మృతి చెందినట్లు గుర్తించింది. ఫారెస్ట్ ఏరియాలో చిరుత మృతి పలు అనుమానాలకు తావిస్తోంది. కొద్దిరోజుల క్రితం చిరుత మృతి చెందినట్లు భావిస్తున్న అధికారుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చిరుత నోటిలోని పళ్ళు, పంజాలోని గోర్లు పీకేసినట్లు గుర్తించిన అధికారులు చిరుత ఎలా చనిపోయిందన్న దానిపై ఆరా తీస్తున్నారు. వేటగాళ్ళ ఉచ్చుకు బలైనట్లు అనుమానిస్తున్నారు.ఘటన స్థలాలికి చేరుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు ఢీ కంపోజైన చిరుతకు మృతిపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు తిరుపతి జూనియర్ వైద్యులు, స్థానిక వెటర్నరీ డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహిస్తుండగా చిరుత మృతికి గల కారణాలను అటవీ శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. చిరుత మృతికి వేటగాళ్లు ఉచ్చు కారణమా లేక రైతులు పంటపొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కారణమా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు అనారోగ్యంతో మృతి చెందిందా అని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం పూర్తయ్యాకనే చిరుత మృతికి గల కారణాలు, వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## మూసీ పునరుజ్జీవానికి చంగ్‌చియాన్ నది స్ఫూర్తి.. మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

సియోల్ మోడల్ అమలుపై అధ్యయనం చేసేందుకు మంత్రులు, ఎమ్మెల్యేల బృందం దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా ఇవాళ మంత్రి పొంగులేటి సియోల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవానికి చంగ్‌చియాన్ నది గొప్ప స్ఫూర్తి అని అన్నారు. ప్రక్షాళన తరువాత ప్రజలకు మూసీ నది అంటే ఏంటో చూపిస్తామని తెలిపారు. పునరుజ్జీవం తరువాత మూసీ కూడా చంగ్‌చియాన్ నది లాగా అందంగా మారడం ఖాయమని పేర్కొన్నారు. సియోల్‌లో 2 వేల సంత్సరానికి ముందుకు.. ఆ తరువాత పరిస్థితులపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ పర్యటించి పూర్తి వివరాలు తెలుసుకున్నారని గుర్తు చేశారు. వైశాల్యం, జనాభా పరంగా సియోల్, హైదరాబాద్ ఒకే విస్తీర్ణంలో ఉన్నాయని.. అలాంటప్పుడు హైదరాబాద్ సియోల్‌తో పోటీ పడటంలో తప్పేముందని అన్నారు. గత కొన్ని దశాబ్ధాలుగా మూసీ పరివాహక ప్రాంతం హైదరాబాద్ మహానగరాన్ని పట్టి పీడిస్తోందని పేర్కొన్నారు. వేల కుటుంబాలు ఆ మురికి కూపంలో నివసిస్తూ.. ఇబ్బందులు పడుతున్నారని వారందరి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. సియోల్‌లో నదుల సుందరీకరణ విషయంలో నిర్వాసితులైన ప్రజలకు ఇక్కడి ప్రభుత్వం ఎలా వారికి ఆదుకుందనే విషయంపై ఇన్‌డెప్త్‌గా స్టడీ చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియలే : అమిత్ షా

మొదటి పేజి తరువాయి

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలను అణచి వేయడానికి భారత బలగాలు గత పదేళ్లుగా శాయశక్తులా కృషి చేస్తున్నాయని.. అయినప్పటికీ ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియలేదని ఆయన అన్నారు. దేశం నుంచి ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడానికి ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని షా చెప్పారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దేశాన్ని రక్షించడానికి 36,468 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగాల వల్లే దేశం సురక్షితంగా ఉందని అమిత్ షా అన్నారు. గత ఏడాది కాలంలో దాదాపు 216 మంది పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదని అమిత్ షా అన్నారు. తమ పదేళ్ల పాలనలో జమ్ముకశ్మీర్, వామపక్ష అతివాద ప్రభావిత ప్రాంతాల్లో శాంతి నెలకొన్నదని చెప్పారు. అయినా పోరాటాన్ని ఆపబోమని, కశ్మీర్‌లో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించే కుట్రలు, చొరబాట్లకు పాల్పడుతున్న ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం పోరాడుతూనే ఉంటుందని షా తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు షా నివాళు లర్పించారు. కాగా 1959లో లడఖ్‌లో చైనా సైనికులు జరిపిన ఆకస్మిక దాడిలో మరణించిన పోలీసులు, ఇతర అధికారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.


# చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, బాలకృష్ణలపై రోజా విమర్శలు



అమరావతి : కూటమి పాలనలో ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా అన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస భరోసాను కూడా ఇవ్వలేకపోతోందని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న దాడులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇందుకేనా ప్రజలు మీకు ఓటు వేసిందని అడిగారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోతుంటే హోం మంత్రి అనిత వెటకారంగా మాట్లాడుతున్నారని రోజా మండిపడ్డారు. దిశ యాప్ ఉంటే అభాగ్యులకు న్యాయం జరిగేదని... కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దిశ యాప్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో 74 మందికి పైగా ఆడపిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు వెళ్లి 'అన్ స్టాపబుల్' షోలో పాల్గొన్నారని రోజా విమర్శించారు. బాలకృష్ణ, పవన్ కల్యాణ్ సినిమా షూటింగుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. సినిమా షూటింగులు చేసుకునే వారికి రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టాలని, ఓట్లు వేసిన ప్రజలకు రక్షణగా నిలవాలని సూచించారు.

# రౌడీలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన చంద్రబాబు.. జగన్ పై విమర్శలు!

మొదటి పేజి తరువాయి



ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా చంద్రబాబు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు ప్రాణ త్యాగం చేశారని... వారంతా ప్రజల హృదయాలలో త్యాగధనులుగా నిలిచిపోయారని చంద్రబాబు అన్నారు. అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. రాష్ట్ర ప్రగతిలో పోలీసులది కీలక పాత్ర అని అన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటం కోసం పోలీసులు రాత్రింబవళు కృషి చేస్తున్నారని కొనియాడారు. పోలీసుల శ్రమను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. పోలీసుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని సీఎం అన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత పోలీసు వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. వాహనాలు, పరికరాలు, సాంకేతిక సదుపాయాలను కల్పించామని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో పోలీసు శాఖ కోసం రూ. 600 ఖర్చు చేశామని తెలిపారు. కొత్త వాహనాల కోసం రూ. 60 కోట్లు వెచ్చించామని చెప్పారు. రూ. 27 కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ పరికరాలు కొనుగోలు చేశామని తెలిపారు. పోలీసుల సంక్షేమానికి రూ. 55 కోట్లు కేటాయించామని వెల్లడించారు. ఏపీ పోలీసు అంటే దేశానికే మోడల్ గా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు జరుగుతున్నాయని... ప్రతి కేసును సవాల్ గా తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు. నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆడబిడ్డల రక్షణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో కానిస్టేబుల్ నియామకాలను చేపడతామని చెప్పారు. అమరావతిలో అమరవీరుల సంస్మరణ స్థూపాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇకపై జీరో క్రైమ్ నమోదు కావాలని అన్నారు. రాష్ట్రంలో నేరాల తీరు మారుతోందని సీఎం చెప్పారు. నేరస్తుల కంటే పోలీసుల వద్ద ఎక్కువ టెక్నాలజీ ఉంటేనే వారిని కట్టడి చేయగలమని అన్నారు. రాజకీయ నాయకుల ముసుగులో కొందరు నేరాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీలు ఇష్టానుసారం వ్యవహరిస్తే వారి తాట తీస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, ఎర్రచందనం, మాఫియాకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. గత ముఖ్యమంత్రి జగన్ సర్వే రాళ్ల కోసం రూ. 700 కోట్లు వృథా ఖర్చు చేశారని విమర్శించారు. రూ. 12 కోట్లతో ఇంటికి కంచె ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం పోలీసులకు సరెండర్ లీవ్స్ కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు.

# మత విద్వేషాలను రెచ్చగొడితే వదిలిపెట్టేది లేదు.. సీఎం రేవంత్ మాస్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి



సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోషామహల్ పోలీసు స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ.. సంఘ విద్రోహ శక్తులు చెడు ఆలోచనలతో ఉద్రిక్త పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నాయని, వాటిని దీటుగా ఎదుర్కొని తిప్పికొడతామని పేర్కొన్నారు. శాంతిభద్రతలను విఘాతం కలిగించేందుకు ఎవరు ప్రయత్నించినా సహించేది లేదని హెచ్చరించారు. ఇక ఈ సంఘటనపై పోలీసు దర్యాప్తు జరుగుతోందని, పోలీసులపై ఎలాంటి అనుమానాలు వద్దని, విచారణ నిష్పక్షపాతంగా కొనసాగుతుందని, దోషులకు కచ్చితంగా శిక్ష పడుతుందని భరోసా ఇచ్చారు.

పోలీసులకు ఎల్లప్పుడూ అండగా ప్రభుత్వం:

ఖద్దర్, ఖాకీల విధులను సమాజం ఎప్పుడు నిశితంగా గమనిస్తుందని, అందుకే వారందరికీ ఆదర్శంగా ఉండేలా మనం పని చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం పోలీసులకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని మాటిచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రజలతోనే ఉండాలి తప్ప.. క్రిమినల్స్‌తో కాదని, తప్పు చేసిన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, అలాగే బాధితులకు సహనంతో, ఓపికతో సహకరించాలని సూచించారు.

అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో ట్రాఫిక్ నియంత్రణ

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు అర్టిఫిషియల్ ఇంటిజెన్స్‌ను ఉపయోగించాలని సీఎం సూచించారు. దీని కోసం అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం, ఇతర సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం రెడీగా ఉందన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ క్రైం నేరాల నియంత్రణలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దేశంలోనే నెంబర్ 1గా గుర్తింపు తెచ్చుకున్నారని పోలీసులను అభినందించారు. " గత 10 ఏండ్లలో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా విపరీతంగా పెరిగిందని, దానిని అరికట్టడంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూర్ అద్భుతంగా పనిచేస్తోంది. మన పోలీసుల పని తీరు దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. అందుకే పక్క రాష్ట్రాల పోలీసులు కూడా తెలంగాణకు వచ్చి శిక్షణ పొందుతూ వారి నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారు. తీవ్రవాద, ఉగ్రవాద చర్యలను నియంత్రించడంతో మన రాష్ట్ర ఎస్ఐబి, గ్రేహౌండ్స్, ఇతర పోలీసు విభాగాల నైపుణ్యాన్ని పక్క రాష్ట్రాల్లో కూడా ఫాలో అవుతున్నారు. మన ఫోరెన్సిక్ ల్యాబ్ ఇచ్చే రిపోర్ట్‌ల ఆధారాంగా అనేక కేసులలో నిందితులు పట్టుబడ్డారు." అంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పోలీసు వ్యవస్థపై ప్రశంసల వర్షం కురిపించారు.

పోలీసులకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి..

అమరులైన పోలీస్ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

పోలీసులకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి..

గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అమరులైన పోలీస్ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారు అంటే అందుకూ పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధివైపు నడవాలంటే పోలీసులు చాలా కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. పోలీసులు అన్ని రకాల నేరగాళ్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, నేరాలను అదుపు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఎక్కువగా చదువుకున్నవారు సైబర్ క్రైమ్ బాధితులుగా మారుతున్నారని, సైబర్ క్రైమ్, డ్రగ్స్ మహమ్మారి ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. పంజాబ్ రాష్ట్రంలో డ్రగ్స్ విషయంలో విపత్కర పరిస్థితిని ఎదురుకుంటుందని, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్లో డ్రగ్స్ విరివిగా రవాణా పెరిగిపోయిందని చెప్పారు.డ్రగ్స్ అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన సంఘటనలో నేరగాలను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుండి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ కోటి రూపాయలు, సబ్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు,%ణంజూ% అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు నష్టపరిహారం అందించనున్నట్లు వెల్లడించారు. .50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు

# చెల్లెలు షర్మిలతో అన్న జగన్ రాజీ ఒప్పందం?

మొదటి పేజి తరువాయి

దాని సారాంశాన్ని సింపుల్ గా చెప్పాలంటే..మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి.. ఆయన సోదరి షర్మిలతో ఆస్తికి సంబంధించి లెక్కల్లో తేడాలు ఉన్న విషయం తెలిసిందే. దివంగత మహానేత వైఎస్ కోరికకు తగ్గట్లు కాకుండా ఆస్తి పంపాల విషయంలో అన్నాచెల్లెళ్ల మధ్య కొన్ని తేడాలు ఉండటం.. పట్టుదల కారణంగా ఇద్దరి మధ్య విభేదాలు పెరిగి పెద్దవి కావటం తెలిసిందే. చివరకు ఒకరిని ఒకరు పలుకరించుకోనంతగా పరిస్థితులు మారాయి. ఇదిలా ఉండగా.. తాజాగా ఆయన ఆస్తుల పంపకానికి సంబంధించి చెల్లెలు షర్మిలతో రాజీకి వచ్చినట్లుగా ఆంధ్రజ్యోతి కథనం తాజాగా వెల్లడించింది. ఇంతకూ ఆ కథనంలో ఏం పేర్కొన్నారు. ఏం చెప్పారన్నది యథాతథంగా ఇస్తున్నాం. ఇది మొత్తం సమాచారం బదిలీలో భాగంగానే ఇస్తున్నామన్న విషయాన్ని గుర్తించగలరు. ఇంతకూ కథనంలో పేర్కొన్న ముఖ్యంశాల్ని చూస్తే.. - వాస్తవానికి తన ఆస్తిలో కుమార్తె షర్మిలకు సమాన వాటా ఉండాలని వైఎస్ రాజశేఖరరెడ్డి పలుమార్లు చెబుతుండేవారు. కానీ ఆయన మరణానంతరం ఆమెకు వాటా ఇచ్చేందుకు జగన్ ససేమిరా అన్నారు. అంతేకాకుండా ఆమెను పలు రకాలుగా వేధించారు. ఇంటి నుంచి దాదాపు వెలివేశారు. ఇది సరికాదని వైఎస్ కుటుంబానికి సన్నిహితులైన చాలా మంది చెప్పి చూసినా జగన్ ఖాతరు చేయలేదు. - తండ్రి వైఎస్ ఇచ్చిన మాటను నెరవేర్చాలని ఆయనకు ఎంతగా నచ్చజెప్పినా.. ఆస్తుల పంపిణీకి ససేమిరా అన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ కోసం తీవ్రంగా శ్రమించిన షర్మిల.. జగన్ అసలు స్వరూపం అర్థమయ్యాక పోరాటం తప్ప మరో మార్గం లేదని గ్రహించారు. తన హక్కుల కోసం ఆమె ఒకరకంగా భారీ ధర్మ యుద్ధమే చేశారు. అలుపెరుగని రీతిలో ఆమె చేసిన పోరాటం ఇప్పుడు ఫలితాలనిస్తున్నట్లు స్పష్టమవుతోంది. - షర్మిల రాజకీయ రంగ ప్రవేశాన్ని జగన్ మొదట్లో అంతగా పట్టించుకోలేదు. ఆమె తెలంగాణకు పరిమితం కావడంతో తనకు వచ్చిన నష్టం ఏమీ లేదన్నట్లు ఉండిపోయారు. తన మొండి వైఖరిని కొనసాగించారు. కానీ మొన్నటి ఎన్నికలకు ముందు ఆమె ఏపీ రాజకీయాల్లో అడుగుపెట్టడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. ఏకంగా రాష్ట్ర పీసీసీ పగ్గాలు చేపట్టి జగన్‌పై పదునైన విమర్శలతో ఆమె కత్తి దూయడంతో జగన్‌కు దిమ్మతిరగడం మొదలైంది. తనకు జరిగిన అన్యాయాన్ని ఆమె ఊరూవాడా ఎలుగెత్తి చెబుతూ, జగన్ నిజ స్వరూపాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయగలిగారు.- మరోవైపు చిన్నాన్న కుమార్తె సునీత విషయంలోనూ జగన్ అదే మొండి వైఖరితో వ్యవహరించి, బాబాయ్ హంతకులకే మద్దతిచ్చారు. దీంతో ఇద్దరు చెల్లెళ్లూ ఏకమయ్యారు. సొంత జిల్లాలో జగన్‌కు వ్యతిరేక పవనాలు ప్రారంభమవడం పరిస్థితి తీవ్రతను చెప్పకనే చెప్పింది. - గడచిన ఐదేళ్లూ జగన్‌కు మద్దతిచ్చిన బీజేపీ.. ఎన్నికల వేళ ఆయన్ను వదలి చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి కట్టింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. దాంతో జగన్‌కు చుక్కలు కనిపించడం ఆరంభమైంది. మరో వైపు తన మీద ఉన్న కేసుల విషయంలో ఇన్నాళ్లూ కేంద్రంలోని ప్రభుత్వం అండతో ధిలాసాగా నెట్టుకొచ్చిన జగన్‌కు.. ఒక్కసారిగా సీన్ రివర్స్ అయింది - మొత్తంమీద రాష్ట్రంలో అధికారం పోయింది. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలోనూ వ్యతిరేక ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. కేంద్రంలో పెద్దల అండా దూరమైంది. ఇక ఎవరూ కరుణించే పరిస్థితి లేదు. మిగిలింది.. కాంగ్రెసతో కాళ్లబేరానికి వెళ్లడమే! కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వంటి వాళ్లు జగన్ విషయంలో కొంత సాఫ్ట్‌గా ఉన్నారన్న వాదన ఉంది. కానీ ప్రధాన సమస్య షర్మిలే. ఇప్పుడు ఆమె చిన్నా చితకా నాయకురాలేమీ కాదు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు. ఆమెతో ఘర్షణ కొనసాగిస్తే తనకు కాంగ్రెస్ వైపు చూసే చాన్స్ ఉండదని జగన్‌కు అర్థ మైంది. - కాంగ్రెస్ అండ లేకపోతే భవిష్యత్తు శూన్యమని ఆయన గ్రహించారు. దాంతో గత్యంతరం లేక చెల్లితో రాయబేరాలు నడపడం మొదలెట్టారు. గత కొద్దిరోజులుగా ఆయన తరచూ బెంగళూరు వెళ్లి, షర్మిలతో ఆస్తుల పంపకాలకు సంబంధించి మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చాయని, షర్మిల కోరిన విధంగా ఆస్తుల్లో వాటా ఇవ్వడానికి జగన్ ఓకే అన్నాటకే రన్నది సమాచారం. - ఈ విషయంలో జగన్ మాట నిలబెట్టుకుంటే ఆయనను కాంగ్రెసకు దగ్గర చేయ డానికి షర్మిల కూడా సానుకూలంగా ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి వైసీపీని కాంగ్రెసలో విలీనం చేస్తారన్న ప్రచారం కూడా ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఆ పార్టీతో సయోధ్యకే జగన్ పరిమితమయ్యే అవకాశముంది.

## అందరూ మీ నాన్నలా గొప్ప ఇంజినీర్‌లా ఉండలేరు కేటీఆర్.. కాంగ్రెస్ ఎంపీ కౌంటర్

హైదరాబాద్ : : కేటీర్ అందరూ మీ నాన్నలా గొప్ప ఇంజనీర్‌లా ఉండరని, అడ్డగోలుగా మాట్లడితే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ నేతల సియోల్ టూర్ పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు. దీనిపై చామల.. లక్షకోట్ల కాళేశ్వరం డిజైన్ రూపకర్త, దేశంలోనే గొప్ప ఇంజనీర్ అయిన నీ అయ్య లెక్క అందరూ ఉండరు కేటీఆర్ అని విమర్శలు చేశారు. అలాగే ఇంట్లో కూర్చునే లక్షకోట్లతో కాళేశ్వరం డిజైన్ చేసి, 50 వేల కోట్లు కమీషన్ల రూపంలో మింగేసిన మీలా ఉండరు కదా అని ఎద్దేవా చేశారు. మాది ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మేము జవాబుదారీ అని చెప్పారు. అంతేగాక నీ ఘడీల పాలనలో అడిగేవారు లేరని అందినకాడికి దోచుకుతిన్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అడ్డగోలుగా మాట్లాడితే తెలంగాణ ప్రజలు గుడ్డలూడదీసి కర్రుతో వాత పెడతరు జర భద్రం అని కేటీఆర్ ను ఎంపీ హెచ్చరించారు. కాగా కేటీఆర్ కాంగ్రెస్ నేతల సియోల్ టూర్ పై.. సియోల్ లో రివర్ ఫ్రంట్ అభివృద్ధిని అంచనా వేయడానికి బృందాన్ని పంపినందుకు అభినందనలు అంటూ.. వారు అద్భుతమైన ఫలితాలతో తిరిగి వస్తారని, 1.5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయడాన్ని సమర్థిస్తారని నేను భావిస్తున్నానని ఎద్దేవా చేస్తూ ట్వీట్ చేశారు.

# సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారు: షర్మిల




ఫీజు రీయింబర్స్ మెంట్ అంశంలో మాజీ సీఎం జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రిక అని, మహానేత హయాంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక పథకం అని వెల్లడించారు. పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మంది ఇంజినీర్లను, డాక్టర్లను తయారుచేసిన గొప్ప పథకం అని షర్మిల అభివర్ణించారు. అయితే, నాడు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే... ఆయన సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారని విమర్శించారు. జగన్ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3,500 కోట్లు పెండింగ్ లో పెట్టడం నిజంగా సిగ్గుచేటు అని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని, తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారని మండిపడ్డారు. దోచుకుని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై చూపలేదని ధ్వజమెత్తారు. వైఎస్సార్ తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీని వ్యతిరేకించారని, కానీ అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యారని షర్మిల విమర్శించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన మోదీ వారసుడు జగన్ అని అభివర్ణించారు. అలాంటి వ్యక్తులకు వైఎస్సార్ ఆశయాలు గుర్తుంటాయని అనుకోవడం, వారు వైఎస్సార్ ఆశయాలకు వారసులు అవుతారని అనుకోవడం పొరపాటు అని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే, నేడు కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ చేసింది మహాపాపమైతే, కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని విమర్శించారు. "ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం... బకాయిలు ఎవరు పెట్టినా, వాటిని విడుదల చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. వెంటనే నిధులు విడుదల చేయండి... ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తరఫున స్పష్టం చేస్తున్నాం" అని షర్మిల సోషల్ మీడియాలో స్పందించారు.

## ఈవీఎంలపై ఎలన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..



ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించాలని ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు ఎలన్ మస్క్ సమర్థించారు. అంతేకాదు ఓటింగ్ మెషీన్‌పై కూడా ఆందోళన కరమైన అంశాన్ని పంచుకున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఆరోపించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో మస్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలో కూడా ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) విషయంపై గతంలో మస్క్ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పెన్సిల్వేనియాలో జరిగిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ.. ఓటింగ్ యంత్రాలు ఎన్నికలను రిగ్ చేస్తున్నాయన్నారు. డొమినియన్ ఓటింగ్ యంత్రాలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ యంత్రాలను ఫిలడెల్ఫియా, మారికోపా కౌంటీలలో ఉపయోగిస్తున్నారని, అయితే చాలా ఇతర ప్రదేశాలలో ఉపయోగించలేదని ఆయన చెప్పారు. ఇది యాదృచ్ఛికంగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఉపయోగించాలని, వాటిని చేతితో లెక్కించాలని కోరారు. "నేను సాంకేతిక నిపుణుడిని. నాకు కంప్యూటర్ల గురించి బాగా తెలుసు. నేను కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను విశ్వసించనను. ఎందుకంటే దానిని హ్యాక్ చేయడం చాలా సులభం. పేపర్ బ్యాలెట్ విషయంలో ఆ అవకా లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధాశం లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలి" అని మస్క్ అభిప్రాయపడ్డారు. కాగా.. ఈ సారి ఎన్నికల్లో ఎలన్ మస్క్ రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా నిలిచారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ట్రంప్ రాజకీయ కార్యాచరణ కమిటీకి 75 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చారు.

## మత గురువు మౌలానా సజ్జాద్ మరణం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క..



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు కుటుంబానికి సుదీర్ఘ కాలంగా అనుబంధం ఉన్న అత్యంత ఆప్తులు, సన్నిహితులు మెట్టుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ మత గురువు మౌలానా సజ్జాద్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క.. తనయులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ కపిల్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతక్క మాట్లాడుతూ.. తమ కుటుంబానికి సలహాలు, సూచనలు అందిస్తూ.. నిరంతరం తమ శ్రేయస్సు కోరే మత గురువు మౌలానా సజ్జాద్ మృతి తమకు వ్యక్తిగతంగా తీరని లోటని అన్నారు

## నీట్ లో సత్తా చాటి ఎంబీబీఎస్ సీట్ సాధించిన మెట్ పల్లి యువకుడు కి సియాసత్ గ్రూప్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి మెడికో అవార్డ్






మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం కి చెందిన షేక్ సాలిక్ పాషా సన్నాఫ్ షేక్ సాజిద్ పాషా తనయుడు న్యూస్ టౌన్ రిపోర్టర్ నిజాంబాద్ షహీన్ కాలేజీలో నీట్ లో సత్తా చాటి ఎంబీబీఎస్ సీట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సిద్దిపేట్ లో సాధించిన సందర్భంగా మెట్ పల్లి యువకుడికి హైదరాబాద్ సియాసత్ గ్రూప్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి మెడికో అవార్డ్ సియాసత్ గ్రూప్ ఆఫ్ హెూనాబ్లే ఎమ్మెల్సీ మరియు సియాసత్ న్యూస్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్ , ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ లతీఫ్ ఖాన్ హైదరాబాద్ లో ఘనంగా సన్మానించి అవార్డు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సియాసత్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న వారు స్టూడెంట్స్ మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ లెక్చరర్స్ సియాసత్ న్యూస్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్ , ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ లతీఫ్ ఖాన్ పాల్గొన్నారు

## మునగ ఎదురు సాగు వల్ల రైతులకు ఎన్నో లాభాలు

### -ఏడిఏ లాల్ చంద్





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి సోమవారం వెంకట్యా తండా గ్రామంలో మునగా మరియు ఎదురు సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏడి ఏ. లాల్ చందు మాట్లాడుతూ, రైతులు ఒకే రకమైన పంటను ఏండ్ల తరబడి వేయడం వలన భూమి సారం తగ్గి దిగుబడులు తగ్గుతూ వస్తుందని, గనుక మొక్కజొన్న, పత్తి, వరి, ప్రత్యానయంగా మునగ, పంటలు సాగు చేయడం వలన పెట్టుబడి ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నుండి పొంది లాభాలు మాత్రమే రైతులకు వస్తాయని తెలియజేశారు, ఒక ఎకరం భూమిలో 1000 మొక్కలు నాటడం ద్వారా విత్తర ఖర్చు, గుంట తవ్వడానికి మొక్కల సంరక్షణకు ఈజీఎస్ నుంచి లక్ష వరకు పెట్టుబడి రైతులకు అందజేస్తారని వెయ్యి ముక్కలకు సుమారు లక్ష మునక్కాయలు మార్కెట్ లో అమ్మటం వలన లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని అలాగే మునగాకు ఎండబెట్టి అమ్మడం ద్వారా మూడు దఫాలకు కేజీ 75 రూపాయలు చొప్పున 6750 అదనంగా పొందవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో ఏ.ఎం.ఓ ఎన్.అన్నపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్, లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిడ్స్, బిస్కెట్లు, శీతల పానీయాలు పంపిణీ



మానుకోట జిల్లా ప్రతినిధి/(గౌతమ్ న్యూస్): లైన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి పర్వతగిరి గ్రామపంచాయతీ జిల్లా సెకండరీ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, సోమ్లు తండా ప్రైమరీ పాఠశాల, లక్ష్మ తండా ప్రైమరీ పాఠశాల, బురుకుంట తండా అంగన్వాడీలల్లో న్యూట్రిషన్ కిడ్స్ అందజేసిన లైన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రోయురు సురేష్, లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ధర్మసోత్ నారాయణ సింగ్ అన్ని పాఠశాల విద్యార్థులకు న్యూట్రిషన్ కిడ్స్, శీతల పానీయాలు అందజేశారు. ఈ సందర్భంగా లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ధరంసోత్ నారాయణ సింగ్ మాట్లాడుతూ సోమవారం నాడు పర్వతగిరి పాఠశాలలో శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు మన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు న్యూట్రిషన్ కిడ్స్, బిస్కెట్లు, శీతల పానీయాలు పంపిణీ చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధరావత్ రెడ్డి నాయక్ కి పాఠశాల తరఫున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రోయ్యూరు సురేష్, జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు, లింగమూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధరంసోత్ నారాయణ సింగ్, ట్రస్ట్ సభ్యులు బోడ నాయక్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఊడిగే విజయ రాజశేఖర్ ఆధ్వర్యంలో దివ్యంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ




సైదాపూర్ (గౌతమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దేనపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో సోమవారం రోజున ఉడిగే విజయ రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ చేతులమీదుగా దివ్యంగులకి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు, ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ కు శాలువాతో సన్మానించారు. అనంతరం హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ దివ్యంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాస్లు వినియోగించుకోవాలి.ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని,ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం వల్ల తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చునని, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం,పర్యావరణం కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, మాజీ సర్పంచి తాటిపల్లి యుగంధర్ రెడ్డి , ఆదిరెడ్డి,మరియు ఆర్టీసీ సిబ్బంది బోల్ల హరీష్ , జెట్టి కనకయ్య,అంజయ్య, శ్రీనివాస్, రవి, రాజయ్య, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో సంక్షేమ పథకాలు!!

## సంక్షేమ పథకాలకు మంగళహారతి!! రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన!!






నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు పువ్వులు కాయలు చేసి చూపిస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్ది ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంక, గాంధీ సాక్షిగా అమలు చేసి చూపిస్తామని రాష్ట్రంలో 2023 ఎన్నికల ప్రచారంలో వివిధ రకాల డిక్లరేషన్ పేరుతో ఏ రాష్ట్రంలో ఏ భుత్వం ఏ పార్టీ ఇవ్వని హామీలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తికాకముందే సంక్షేమ పథకాలు సంక్షోభంలో పడ్డాయి, అంతేకాక ఇచ్చిన హామీలకు ప్రభుత్వం మంగళ హారతి తిప్పింది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వరుసగా పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలు కూడా ఆ ప్రభుత్వం పై వ్యతిరేకత లేకపోయినా మార్పు రావాలని మార్పు కోరుకున్నారు, అది కూడా స్వల్ప మెజార్టీతో కేవలం 64 స్థానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అష్టకష్టాలతో గట్టెక్కింది, టిఆర్ఎస్ పార్టీ 39 సీట్లతో తెలంగాణలో






40% ఓటింగ్ షేర్ తో బలమైన ప్రతిపక్ష పార్టీగా నిలదొక్కుకున్నది అయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు దాదాపు 69 రకాల హామీలను అందులో ముఖ్యంగా ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పింది, రైతు భరోసా పథకం పేరుతోను 2023 యాసంగి సీజన్ లో ఎకరాకు 7500 ఇవ్వవలసిన ప్రభుత్వం కేవలం ఐదు వేల రూపాయలతో సరిపెట్టి రైతు భరోసా చేసింది, ఆ తర్వాత 2024 సంవత్సరం వర్షాకాలం ఖరీఫ్ సీజన్ సంబంధించిన రైతు భరోసా పథకానికి రామ్ రామ్ పలుకుతూ మంగళహారతులు తిప్పింది, ఈ పథకం ఖరీఫ్ సీజన్ నుంచి ఇవ్వడం సాధ్యం కాదని అది కూడా యాసంగి సీజన్ నుంచి తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్ర ప్రజలకు చెప్పడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు నిరసనలు మొదలుపెట్టారు, అంతేకాక అధికారంలోకి వస్తే 2 లక్షల రూపాయల పంట రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పి మాట మార్చింది తెలంగాణ అమరవీరులకు, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పింది, అడ్రస్ లేదు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఎక్కడ ఉంది ఇవ్వలేదు, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ, రైతులకు వడ్డీ లేకుండా మూడు లక్షల వరకు పంట రుణాలు, అంతేకాక రైతు కూలీలకు 12 వేల రూపాయలు, రైతులకు అన్ని పంటలకు మద్దతు ధర, భూమిలేని రైతులకు సైతం అందిస్తామని చెప్పింది, వీటితోపాటు ధరణి పోర్టల్ భూమాతగా మారుస్తామని, ఆడపిల్లల పెండ్లిలకు లక్ష రూపాయల పెండ్లి కానుక తో పాటు 10 గ్రాముల బంగారం చెప్పింది, కానీ ఇవ్వలేదు, 18 సంవత్సరాలు నిండిన బాలికలకు స్కూటీలు వాహనాల పంపిణీ చేస్తామని చెప్పింది, నిరుద్యోగ యూత్ కమిషన్ ద్వారా 10 లక్షల రూపాయలు వడ్డీ లేకున్నా రుణాన్ని అందిస్తామని చెప్పింది, దివ్యాంగులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్, మహిళలకు వితంతువులకు 4000 రూపాయల పెన్షన్ పంపిణీ చేస్తామని చెప్పి, అంతేకాక ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచుతామని చెప్పింది, వీటితోపాటు ఎస్సీ ఎస్టీలకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం మూడు ఎస్సి మూడు ఎస్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లో చెప్పింది, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇంద్రమ్మ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పింది, జర్నలిస్టుల సంక్షేమ నిధి 100 కోట్ల రూపాయలు ఇస్తామని మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, తో పాటు ప్రతి మండల కేంద్రంలో మార్కెట్ యార్డుల












ఏర్పాటు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, తో పాటు మరికొన్ని సాధ్యం కానీ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తెలంగాణలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయాల దేవుళ్ళ మీద ప్రమాణం వేసి చెప్పిన ప్రభుత్వం వాటిని అమలు చేయకుడా రోజురోజుకు కాలయాపన చేస్తూ అన్ని పథకాలకు మంగళహారతి తిప్పి రామ్ రామ్ అంటుంది, వీటితో పాటు చెప్పలేని పథకాలు సాధ్యం కానీ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది ఈ పథకాలపై ప్రతి ఒక్కరు గ్రామాలలో రైతులు ,రైతు కూలీలు, నిరుద్యోగులు, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ విమర్శిస్తున్నారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పుడు ఎందుకు ప్రజలకు తప్పుడు హామీలు ఇవ్వాల్సి వచ్చిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ,రాష్ట్ర ప్రజలు అడగలేదు అలాంటి సందర్భంలో ప్రభుత్వం ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా ప్రభుత్వం తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

# మూగ జీవానికి ప్రసవం చేసిన 1962 సిబ్బంది

### చనిపోయే స్థాయి నుండి రెండు ప్రాణాలు బ్రతికించారు. ఆనందం వ్యక్తం చేసిన రైతు.






ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు మండల కేంద్రంలోని బరిగలానిపల్లి గ్రామానికి చెందిన జీలెందర్ అనే రైతుకు ఉన్న మేకకు ప్రసవ సమయం దగ్గరికి రావడంతో రెండు రోజుల అనారోగ్యంగా మాయ కనపడే విధంగా కనపడింది తన ప్రయత్నం తో ఎప్పటిలాగే ప్రసవిస్తుందనుకున్న రైతుకు ఉదయం చూడగానే పరిస్థితి ఆందోళనగా ఉండి పిల్ల చనిపోయినదనుకుని 1962 కి సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మేక పరిస్థితి ని గమనించి ఎంతో చాకచక్యంగా దాదాపు అర గంట ప్రథమ చికిత్స అందిస్తూ ప్రసవం చెయ్యగా పిల్ల ప్రాణాలతో బయటపడగా ఆ రైతు ఆనందం వ్యక్తం చేశాడు.



**ఆశలు వదులుకున్నాం, డబ్బు ఆదా అయింది. రైతు:జీలందర్**

నాకున్న మేక ప్రసవంలో తల్లి బిడ్డలు చనిపోతాయనుకున్న కానీ డాక్టర్ వచ్చి ఎంతో కష్టపడి ప్రసవం చెయ్యగా తల్లి,బిడ్డా క్షేమంగా ఉన్నాయి, బయట ప్రయివేటు వైద్యులను సంప్రదించగా రెండు వేల రూపాయలు అవుతాయని అన్నారు. స్థోమత లేని నా లాంటి రైతులందరికీ పశు సంచార వాహన వైద్య సేవలు ఎంతగానోఉపయోగపడతాయని రైతు జీలందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో 1962 సిబ్బంది డాక్టర్ ధనుంజయ్,పైలెట్ నవీన్, రైతు కుటుంబ సభ్యులున్నారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్

మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లేందు లో జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి, హత్యాయత్నం చేసిన దుండగులందరిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్ల్యూజే ఐజేయు) అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు డిమాండ్ చేశారు. సుదర్శన్ పై దాడిని ఖండిస్తూ సోమవారం మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్ల్యూజే ఐజేయు) ఆధ్వర్యంలో పట్టణంలోని



ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి పై ధర్నా చేపట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో



పాల్గొన్నది ఏడుగురు అయితే ముగ్గురినే అరెస్టు చేశారని మిగతా నిందితులను కూడా అరెస్టు చేయాలని కోరారు. ఈ మధ్య కాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడకపోయిన దురుద్దేశంతో కావాలనే కేసులు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన,అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, కోశాధికారి మక్సుద్, సంయుక్త కార్యదర్శి తరి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగేలా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సాజిద్, సభ్యులు దీకొండా మురళీ, పింజారీ శివ, మహ్మద్ అఫ్రోజ్, అలల రాజేష్, బొల్లం రాజు, హైమద్, సాగర్, మహేందర్, ఎండీ సమీయొద్దీన్..ముత్యాల రమేష్, యానం రాకేష్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేసిన

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ కు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు.కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుంది. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చు. శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా 662 మంది...జనరల్ మజ్దూర్లుగా అత్యధికంగా శ్రీరాంపూర్ నుంచి 662 మంది ఉద్యోగోన్నత పత్రాలను పొందారు. రామగుండం-1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లి లో 467 మంది బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు. మందమర్రిలో 310 మంది, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు ఏరియాలో 218 మంది, ఆర్జీ-3 ఏరియాలో 50 మంది, కార్పోరేట్ లో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ-3 లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పన జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు.

## ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న చిరంజీవి ముచ్చ యశ్విన్

### మొక్కల రాజశేఖర్ ను అభినందించిన ఆకునూరి కనకరాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : చిన్నారులను సైతం ప్రకృతి సేవలు చేయుటకు కృషి చేస్తున్న ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కొట్టురు.నుర్వి రాజశేఖర్ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని రామవరం కు చెందిన సింగరేణి టీబీజీకేఎస్ మాజీ అధ్యక్షులు ఆకునూరి కనకరాజు మనవడు చిరంజీవి ముచ్చ యశ్విన్ (వయస్సు 3సంవత్సరములు) కు ప్రకృతి హరిత దీక్ష ఇచ్చి మొక్కలు నాటించినారు, ఈ చిన్నోడు ప్రకృతి హరిత దీక్ష తీసుకోగానే మొక్కలు నాటుటకు ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చి మొక్కలు నాటినాడు, ఎందరికో చిన్నారులకి స్ఫూర్తి కలిగించాడు, తల్లిదండ్రులు సమక్షంలో పిల్లలను ప్రకృతి సేవలు చేయుటకు కృషి చేయాలని చిన్నారులకు సెల్ఫోన్లను ఉపయోగించకుండా ఇటువంటి సమాజ ప్రకృతి సేవలో పాలుపంచుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కేఎన్ రాజశేఖర్ అన్నారు,ప్రతిరోజు ఒక మొక్క నాటుతూ ఎంతో కృషి చేస్తున్నటువంటి కే ఎన్ రాజశేఖర్ ను ఇటీవల 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోధీ అభినందించినారు, వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఎం,దరో ప్రకృతిని కాపాడటానికి ముందుకు వస్తున్నందుకు రాజశేఖర్ ను అభినందించిన ఆకునూరి కనకరాజు , ఈ బాబు తల్లిదండ్రులు ముచ్చ సుప్రియ రమేష్ దంపతులు తమ కుమారుడు యశ్విన్ కు ప్రకృతి హరిత దీక్ష ఇచ్చినందుకు మొక్కల రాజశేఖర్ కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ నాయకులు ఎస్.కె గౌస్ బాయ్, టిఆర్ఎస్ నాయకులు తోగరు రాజశేఖర్, అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు అర్ధ శతాబ్ది ఉత్సవ సభలను జయప్రదం చేయండి



పోలవరం బుట్టాయిగూడెం (గౌతమ్ న్యూస్): ఈరోజు బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పి డి ఎస్ యు అర్ధ శతాబ్ది ఉత్సవ సభలను జయప్రదం చేయాలని గోడపత్రికలను విద్యార్థులతో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ జిల్లా ఉపాధ్యక్షులు బి. వినోద్ మాట్లాడుతూ పి డి ఎస్ యు ఏర్పడి అక్టోబర్ 12 నాటికి 50 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఆనాడు1972 కాలంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చేగువేరా భగత్ సింగ్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం, విద్యార్థులకు జరిగే అన్యాయానికి, క్యాంపస్ లో విద్యార్థులపై అగ్రకుల విద్యార్థులు చేసే ర్యాగింగ్ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యార్థుల పక్షాన పోరాడిన వ్యక్తి జార్జి రెడ్డి అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జార్జి రెడ్డి క్యాంపస్లో పి డి ఎస్ యు సంఘాన్ని ఏర్పాటుచేసి అన్యాయాలకు అక్రమాలకు అడ్డుకట్ట వేశారన్నారు. జార్జి రెడ్డి ప్రశ్నించే వ్యక్తిత్వం నచ్చని కొందరు రౌడీ మూకలు మతన్మాద శక్తులు జార్జి రెడ్డిని అత్యంత దారుణంగా క్యాంపస్లో హత్య చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఆయన ఆశయాలతో నేటికీ విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం, సమ సమాజ స్థాపన కోసం 50 సంవత్సరాలుగా పి డి ఎస్ యు పోరాడుతుందన్నారు. పి డి ఎస్ యు ఏర్పాటు అయ్యి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అర్ధ శతాబ్ది ఉత్సవ సభలను తెలంగాణ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అక్టోబర్ 24న, ఆంధ్రప్రదేశ్ విజయవాడ ఎంబీవికే భవన్లో నవంబర్ 5 న ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అర్ధ శతాబ్ద ఉత్సవ సభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెదల దుర్గాప్రసాద్, కోటి చుక్కల పద్మశ్రీ, మడివి సంజన, తురసం ప్రియాంక, చింతల భానుప్రియ, చోడెం మంగ, కాకి రమ్య, వంజం రమాదేవి, గురగుంట్ల అరుణ, కరకాల శ్రావణి, దొడ్డి అపర్ణ, గురగుంట్ల బుజ్జి, పాతుకాకుల వివేక్, పర్శిక కార్తీక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులు



పోలవరం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం(గౌతమ్ న్యూస్): విధి నిర్వహణలో తమ సర్వసం అర్పించిన పోలీసులకు గౌరవం వందనం చేసిన ఎస్సై దుర్గా మల్లేశ్వరరావు. సిబ్బందితో అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు విద్యార్థులు మరియు పోలీసులు ర్యాలీ నిర్వహించారు.

# శ్రీధర్ రెడ్డి హత్య వైపు కొల్లాపూర్ రాజకీయాలు!!

## శ్రీధర్ రెడ్డి హత్యను మరిచిపోయిన ప్రభుత్వం ! పోలీస్ శాఖ!! మళ్లీ తెరపైకి శ్రీధర్ రెడ్డి హత్య బాగోతం!! రంగంలోకి టీఆర్ఎస్, బిజెపి

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో ఈ సంవత్సరం మే నెలలో తన ఇంటి ముందు నిద్రిస్తున్న టిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి నాయకులు కొల్లాపూర్ అసెంబ్లీలో టిఆర్ఎస్ పార్టీలో కీలకంగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి హత్య జరిగి నేటికీ ఆరు నెలల సమయం గడిచిన నేరస్థులను అరెస్టు చేయడంలో పోలీస్



శాఖ నిద్రావస్థలో పనిచేస్తుందని ఇప్పటివరకు శ్రీధర్ రెడ్డి హత్యకు సంబంధించిన నేరస్తులను ఎందుకు అరెస్టు చేయలేదని టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి హత్యకు సంబంధించిన విషయంలో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు, ఇది ఇలా ఉన్నప్పటికీ ఇదే హత్యకేసు విషయంలో కొల్లాపూర్ బిజెపి నాయకుడు అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు ఎందుకు నేరస్థులను అరెస్ట్ చేయలేదని ఆరోపిస్తూ ఈ విషయంపై బిజెపి కొల్లాపూర్ ఇన్చార్జి ఏ, సుధాకర్ రావు, అనుచర వర్గంతో చిన్నంబాయి పోలీస్ స్టేషన్ ముందర బైఠాయించి శ్రీధర్ రెడ్డి హత్యకు గల కారణాలు నేరస్థుల వివరాలు తెలపాలని నిందితులను ఎందుకు అరెస్ట్ చేయలేదని పూర్తి సమాచారం ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని భీష్మించుకొని పోలీస్ స్టేషన్ ముందుకు కూర్చుని నిరసన చేపట్టారు, పోలీసులను ప్రశ్నిస్తూ ఈ విషయం పైన చర్చించారు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో చిన్నంబావి, వీపనగండ్ల, పెంట్లవెల్లి మండలాలలో శ్రీధర్ రెడ్డికి రాజకీయంగా ఎంతో పట్టు ఉందని ఆయన వల్ల ఎన్నికల్లో ఓటమి భయం తోని హత్య చేసినట్లు ఆయా గ్రామాలలో విశ్వసనీయవర్గా తెలిసింది, శ్రీధర్ రెడ్డి హత్య పైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సిట్ దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి శ్రీధర్ రెడ్డి హంతకులను కఠినంగా శిక్షిస్తామని ప్రసంగాలు చేయడం తప్ప ఇప్పటివరకు పోలీసులు నియమించిన సిట్ దర్యాప్తు బృందం హత్య కేసులో ఇలాంటి పురోగతి సాధించలేదని విమర్శలు కూడా ఉన్నాయి, ఈ సిట్ దర్యాప్తు బృందాన్నిగత జోగులాంబ గద్వాల జిల్లా మల్టీ జోన్ టు డిఐజి ఆధ్వర్యంలో వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ నేతృత్వంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ వనపర్తి సిసిఎస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కృష్ణ కిషోర్, రవిపాల్ తోపాటు మరి కొంతమందిని దర్యాప్తు బృందంగా నియమించి మూడు నెలల సమయం గడిచిన ఇప్పటివరకు హత్య కేసు అంతకులకు అనవుగా కొనసాగుతుందని విమర్శలు వస్తున్నాయి, శ్రీధర్ రెడ్డి హత్య పైన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రితో సహా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నోరు మెదపడం లేదని ఎందుకు శ్రీధర్ రెడ్డి హత్య నిందితులను వదిలి పెడుతున్నారని




ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటివరకు కొనసాగిన దర్యాప్తులో ఎంతోమందిని పోలీసులు రహస్యంగా బయట పెట్టకుండా అరెస్టు చేసి విచారణ చేసి వదిలిపెడుతున్నట్లు ప్రజలు అంటున్నారు, ఇన్వెస్టిగేషన్ పేరుతోన కాలయాపన చేస్తున్నారని గత కొన్ని రోజుల





క్రితం శ్రీధర్ రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితులు 6 మందిని పోలీసులు అరెస్టు చేసి ఆ తర్వాత రాష్ట్రంలోని మంత్రివర్గంలోని కొంతమంది మంత్రులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి అరెస్టు చేసిన నిందితులను వదిలిపెట్టాలని చెప్పినట్లు తెలుస్తుంది, శ్రీధర్ రెడ్డి హత్య కేసులో అసలైన నిందితులు బయటికి వస్తే అసలు విషయం బయట పడుతుందని భావించిన అధికార పార్టీ చెందిన రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన మంత్రులు ప్రభుత్వం అండదండలతో పోలీసు ఉన్నదా అధికారులకు చెప్పి నిందితులను సురక్షితంగా బయటికి తీసుకుపోయినట్లు ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి, అందుకే ఈ విషయం పైన టిఆర్ఎస్ పార్టీ మళ్లీ శ్రీధర్ రెడ్డి హత్యను వెలుగులోకి తీసుకురావడానికి ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది, కొన్ని సంవత్సరాల నుంచి రాష్ట్రంలోనే కొల్లాపూర్ రాజకీయాలు ఒక మలుపు రాయిగా మిగిలిపోయాయి, కొల్లాపూర్ నియోజక వర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఐదు సార్లు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన జూపల్లి కృష్ణారావు, 2019 ఎన్నికల లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి పైన ఓటమి చెందారు, బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి జూపల్లి కృష్ణారావు పై విజయం సాధించి మా తర్వాత టిఆర్ఎస్ పార్టీలో తీర్థం తీసుకున్నారు, అప్పటినుంచి బీరం టిఆర్ఎస్ ప్రభుత్వంలో తిరుగులేని శక్తిగా రాష్ట్రంలోని ఒక వెలుగు వెలిగి దీపం లాగా మారిపోయారు, కొన్ని సంఘటనల లో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తో పేరు ప్రతిష్టలు పొందారు, కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీరం హర్షవర్ధన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ పొంది




పోటీ చేశారు, ఈ ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఘనవిజయం సాధించారు, అప్పటినుంచి కొల్లాపూర్ రాజకీయాలు జూపల్లి వర్సెస్ బీరం మధ్యన పచ్చగడ్డి వేస్తే బగ్గుమని విధంగా కొనసాగుతున్నాయి, రాజకీయాలు ఒక జూదం లాగా తయారయ్యాయి, ఒకనాడు వెలుగు వెలిగిన జూపల్లి కృష్ణారావు ఓటమిచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అవమానాలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు, మళ్లీ కాంగ్రెస్ లో చేరి టికెట్ పొందికెళ్ళి పొందిన జూపల్లి కొల్లాపూర్ లో తన ప్రతాపాన్ని చూపిస్తున్నట్టు కనిపిస్తుంది, కొల్లాపూర్ రాజకీయాలు ఏ విధంగా ఉన్నా హత్యా రాజకీయాలను ఏ పార్టీ కూడా ప్రోత్సహించడం సరైంది కాదని నియోజకవర్గంలో ప్రజలు అంటున్నారు, అంతేకాక ఇటీవల రాష్ట్రంలో రైతులు,



విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా రైతు భరోసా పథకం నిధులు ఇవ్వలేమని రాష్ట్ర మంత్రి చెప్పడం తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీకి ప్లస్ పాయింట్ గా మారింది, ఇదే భావించి టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ తెలంగాణలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద మొత్తంలో పుంజుకొని రాబోయే రోజుల్లో ఏదో ఒక పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ఇప్పటికి కూడా ప్రజల తీర్పు ఎప్పుడూ ఏమి జరుగుతుందో గమనించకపోవడం గమనర్వం, మొత్తం మీద శ్రీధర్ రెడ్డి హత్య మళ్లీ తెరపై రావడం కొల్లాపూర్ తో పాటు రాష్ట్ర రాజకీయాల్లో రైతు సమస్యలతో పాటు ఇతర సమస్యలతో పాటు హత్య కేసు కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ముప్పును తెచ్చి పెట్టే ప్రమాదం నెలకొన్నట్లు కొంతమంది విశ్లేషకులు నియోజకవర్గం అంటున్నారు, వెంటనే పోలీసులు అధికార పార్టీకి చెక్కభజన చేయకుండా నిజాయితీగా శాంతి భద్రతల విషయంలో ఎవ్వరికి రాజీ పడకుండా పనిచేసే మూడు సింహాల విలువను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి పోలీసు వ్యవస్థ భజన పాట పాడుతున్నారని లేకపోతే బదిలీలు చేయడం సస్పెండ్ చేయడం వంటి బెదిరింపులకు అధికారంలో ఉన్న పార్టీలు పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయని నిజాయితీగా పనిచేస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయడంలో అధికార పార్టీకి ఎప్పటికైనా ప్రజాక్షేత్రంలో ప్రజల తీర్పుతో చెంప దెబ్బ తప్పదని పలువు అంటున్నారు,

## శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్.

### విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ గారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన



పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి,ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇదని తెలిపారు.ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించు కుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం.పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి,సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు.అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఈ సంవత్సరకాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,డిఎస్పీలు చంద్రభాను,రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మెడికల్ కళాశాల పోస్టుల్లో జరిగిన అక్రమాల పై గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట శివశంకర్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కళాశాలలో అక్రమ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా మెరిట్ లేకుండా జిల్లా సెలక్షన్ కమిటీ లేకుండా జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్ అప్రూవల్ లేకుండా మొదటి విడత 32 పోస్టులను రెండో విడతలో 73 పోస్టులలో 49 పోస్టులను మొత్తం రద్దు చేయండి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈరోజు కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కళాశాలలో రూల్స్ కి వ్యతిరేకంగా నిబంధనలను తుంగలో



తొక్కి నిరుద్యోగుల దగ్గర నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి మెరిట్ లేకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా జిల్లా సెలక్షన్ కమిటీ అప్రూవల్ లేకుండా ఏకంగా జిల్లా కలెక్టర్ ని తప్పుదోవ పట్టించి అక్రమ పద్ధతుల్లో ఔట్సోర్సింగ్ యాజమాన్యం చేసిన అక్రమ నియమకాలన్నిటిని రద్దుచేసి కొత్తగా మళ్లీ మెగా జాబ్ మేళా నిర్వహించి 32 పోస్టులు రెండో విడతలో 73 పోస్టులను కలెక్టర్ చైర్మన్గా భర్తీ చేయాలని వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ నాయకులు హరి,మారయ్య పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో ప్రియదర్శిని విద్యార్థి మాలోత్ అఖిల్ కి మొదటి స్థానం



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో 10 కిలోమీటర్ల విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ - పీ. జీ కళాశాల కు చెందిన బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలియజేసినారు. ఈ సందర్భముగా అఖిల్ ను సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు తమ కళాశాల నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసి డ్రైవర్లు క్లీనర్లు సమ్మె బాట







టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని నుంచి బిపిఎల్, నవభారత్, కొత్తగూడెం ఆర్ సిహెచ్ పి, టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నా డ్రైవర్ల వేతనాలు పెంచాలని కోరుతూ సోమవారం నిరవధిక సమ్మెకు దిగారు. గత పది నెలల కిందట సమ్మె నోటీస్ ఇచ్చిన వాయిదా పడుతూ వచ్చిందని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియు సిఐ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, టిప్పర్ డ్రైవర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేకులపల్లి టిప్పర్ కార్యాలయంలో డ్రైవర్ల వేతనాల కోసం సోమవారం మధ్యాహ్నం చర్చలకు యాజమానులే ఆహ్వానించారని తిరిగి చర్చలకు రాకుండా తాత్సారం చేస్తూ ఈనెల 28వ తారీకు నాడు చర్చలు జరపాలని ఫోన్ లో మాట్లాడటం వలన డ్రైవర్లు సోమవారం నుంచి నిరవధికంగా సమ్మెలోకి వెళ్తున్నారని వివరించారు. నిరవధిక సమ్మెగా మారకముందే పిలిచి చర్చలు జరిపి ఒప్పందం చేయాలని గత పదకొండు నెలలుగా ఓపికతో ఎన్ని వాయిదాలు పెట్టినా సమ్మెకు వెళ్లకుండా సామరస్యంగా చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలని యూనియన్ నాయకత్వం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో, యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మధార్, చింటు, రాజేష్, చంటి, వీరభద్రం, రమేష్ బాబు, నరసింహారావు రాజా సురేష్, పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు అమలు జరిపి కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### మిడియం బాబూరావు, మాజీ ఎంపీ.



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): గౌరవ హైకోర్టు తీర్పు అమలు జరిపి కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని భద్రాచలం మాజీ ఎంపీ మిడియం బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచికంటిభవన్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా,నిర్వహించారు, అనంతరం ఆర్డీఓకు వినతపత్రం అంద జేశారు, ఈసందర్భంగా మాజీ ఎంపీ మిడియం బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ టేకులపల్లి మండలం లచ్చగూడెం ,కోయగూడెం, దంతెలతండ, కొత్తతండ, జేత్యతండ గ్రామాలకు చెందిన 105 గిరిజన కుటుంబాలు సాగు భూములు కోల్పోయారని అన్నారు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల నిర్వాసితులు వ్యవసాయ కార్మిక సంఘం,భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించారన్నారు,2011,2024 సంవత్సరాలలో రెండు సార్లు హైకోర్టు లో నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు, వెంటనే అధికారులు గిరిజన నిర్వాసితులకు భూమి నష్టపరిహారం, ఉద్యోగాలు, భూమికి బదులు భూమి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు, కడుదుల వీరన్న, పూనెం స్వామి, దొడ్డ సంపత్ కుమార్, కోటేశ్వరరావు,బోడ క్రిష్ణ,బానోత్ క్రిష్ణ , ఈసం చుక్కమ్మ, భట్టు సత్తెమ్మ, చీమల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## డిస్ట్రిక్ట్ వక్ఫ్ ప్రొటెక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా !!

### సయ్యద్ ఫసియుద్దిన్



నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లాడిస్ట్రిక్ట్ వక్ఫ్ ప్రొటెక్షన్ మరియు కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా సయ్యద్ ఫసియుద్దిన్ తో పాటు మరో ఇద్దరిని నాన్ గవర్నమెంట్ సభ్యులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రొసీడింగ్ జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆస్తుల పరిరక్షణ, వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం ఈ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పాటుపడతారు. దీంతో పాటు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, మరియు అభివృద్ధిపై ఈ కమిటీ పని చేయనుంది.జిల్లా చైర్మన్ గా జిల్లా కలెక్టర్ తోపాటు సభ్యులుగా జిల్లా ఎస్పీ, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్ లేదా ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ (యస్ - ఎల్లర్), జిల్లా రిజిస్టర్ లతోపాటు సభ్యులుగా నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన న్యాయవాది సయ్యద్ ఫసియుద్దీన్, కొల్లాపూర్ కు చెందిన న్యాయవాది మహమ్మద్ నజీరుద్దీన్ తోపాటు ఖాజా బేగం లను సభ్యులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ జారీ చేశారు.

# జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం

- యు.ఎస్. ఏ బార్కెల్ లోని తియోలాజికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ ఫ్రెడ్రిక్ చేతులమీదుగా
- సామాజిక సేవలో గుర్తించి డాక్టరేట్ పురస్కారం
- డాక్టర్ దీపక్ ఫ్రిడ్రిడ్, డాక్టర్ వెంకటస్వామి ల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జానకిరామ్



మెదక్,(గౌతమ్ న్యూస్): మానవతావాది, అందరి ఆత్మీయుడు, ప్రేమస్వరూపుడు, ప్రముఖ సమాజ సేవకుడు తూప్రాన్ ముద్దుబిడ్డ జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం ను అమెరికా బర్కెల్ లోని తియోలాజికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ ఫ్రెడ్రిడ్ చేతులమీదుగా సామాజిక సేవను గుర్తించి డాక్టరేట్ పురస్కారంను



ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ ఫ్రిడ్రిడ్, డాక్టర్ వెంకటస్వామి ల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ తాను ఈ రోజు నా జీవితంలో మరువలేనిది, ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశం అని అన్నారు. ఇందుకు ప్రోత్సహించిన డాక్టర్ వెంకట స్వామి గారికి, డాక్టరేట్ ప్రదానం చేసిన డాక్టర్ దీపక్ ఫ్రీడ్రిడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ ఫెడ్రిడ్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ ఒక నిర్దిష్ట రంగానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మహనీయుని తెలిపారు. ఆయన అందించిన సహకారాన్ని గౌరవించే మార్గంగా డాక్టరేట్ ను జానకిరామ్ గారికి ఇవ్వబడిందనీ తెలిపారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ చేసిన సమాజ సేవకు గుర్తింపుగా అధికారికంగా అందించ బడిందన్నారు. ఉన్నత విద్యా అర్హతను కలిగిఉన్నారు. స్టింగర్ గా, మండల రిపోర్టర్ గా, తాలూకా రిపోర్టర్ గా, స్టాఫ్ రిపోర్టర్ గా, ప్రధాన సంపాదకులుగా, ఎడిటర్ గా, సి.ఈ.ఓ గా అంచలంచలుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ఓ దిన పత్రిక కు చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జానకిరామ్ అన్ని రంగాల్లో రాణించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవక్ గా, ఘట నాయకునిగా, ముఖ్య శిక్షక్ గా, ఓ.టి.సి ప్రథమ వర్ష పూర్తి చేసి సమాజ నిర్మాణానికి కృషి చేశారు. అంతే కాకుండా ప్రముఖ ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ లో చేరి క్లబ్ ప్రెసిడెంట్ గా, జోన్ చైర్మన్ గా, డిస్ట్రిక్ట్ చైర్మన్ గా వేల సంఖ్యలో సేవా కార్యక్రమాలు చేపట్టారనీ తెలిపారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మాస్క్ లు, మందులు అందించిన సేవాతత్పరుడన్నారు. కరోనా సమయంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు గుండా కాలి నడకన వెళుతున్న వారికి కాళ్ళకు బొబ్బలు రావడం తో చెల్లించి 500 పాదరక్షలు (చెప్పులు) పంపిణీ చేశారు. ఆకలి తో అలమిటించిన వారి ఆకలి తీర్చడానికి భోజనం, పులిహోర ప్యాకిట్లు, త్రాగు నీటి సౌకర్యంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న జానకిరామ్ గారికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు అనేది డాక్టరేట్ సంస్థ తో ముందస్తు అందించబడిందన్నారు. అవార్డు గ్రహీత డాక్టర్ జానకిరామ్ సిఆర్ అడ్మినిస్ట్రేషన్లో డాక్టరేట్ గౌరవనీయుడు డాక్టర్ జానకిరామ్ అందుకని, అటువంటి డిగ్రీలు ఒకరి కరికులం విటే లో ఒక అవార్డుగా జాబితా చేయబడి ఉండి అందించబడిందన్నారు. ఈ గౌరవప్రదమైన డాక్టర్ జానకిరామ్ వినియోగానికి సంబంధించి, ఉన్నత సంస్థల విధానాల గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ జానకిరామ్ ఇక ముందు నుంచి డా" వారి పేరుకు ముందు వినియోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. ఉన్నత సంస్థతో అనుసంధానించి మరింత సేవ చేయడానికి ప్రోత్సహిస్తూ జారీ చేయడం జరిగింది. ఇది వారి ఔన్నత్యానికి సంబంధించినది. విస్తృత సమాజంలో సంప్రదాయం ప్రకారం, గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ కరస్పాండెన్స్లో "డా" శీర్షికను ఉపయోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. గ్రహీత సంస్థ మౌఖికంగా, వ్రాతపూర్వకంగా "డా" అని సంబోధించవచ్చు అని అన్నారు. వారి వృత్తి/వ్యక్తిగత జీవితంలో "డా" అని సంబోధించవలెనని తెలిపారు. గౌరవాన్ని స్వీకరించడానికి జానకిరామ్ అర్హత పొందారని తెలియజేశారు. ఇక మీదట మౌఖికంగా, వ్రాతపూర్వకంగా ప్రసంగించడం కొనసాగుతుందనీ తెలిపారు. గౌరవ ఉపసర్గను జానకిరామ్ ఉపయోగించడానికి ప్రముఖ వ్యక్తుల జాబితాలో చేర్చడమైనందని పేర్కొన్నారు. డాక్టర్ జానకిరామ్ తన జ్ఞాపకాల ప్రక్రియ ఎడిటర్ గా రచయితగా కవిగా, సమాజ సేవకుడిగా ఆయన డాక్టరేట్ పొందారని, ఆయనకు డజన్ల కొద్దీ గౌరవ పురస్కారాలు లభించాయన్నారు. ఆయన కుటుంబం మరియు సన్నిహిత మిత్రులు అందరి వ్యక్తులచే "డా. జానకిరామ్" అని పిలవడానికి ఇష్టపడి . గౌరవ డాక్టరేట్ డిగ్రీలు పట్టా సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. గ్రాడ్యుయేషన్ వేడుకలో జానకిరామ్ కు ప్రధానం చేశారు. గ్రాడ్యుయేట్ల ముందు అంగీకార ప్రసంగం చేయడానికి డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ ఆహ్వానించబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం వేడుక జానకిరామ్ జీవితంలో ముఖ్యాంశంగా ఉంటుందన్నారు. గౌరవ డాక్టరేట్ డిగ్రీ కోసం జానకీరాం నామినేట్ చేయగా అన్ని విషయాలు నిశితంగా పరిశీలించి అర్హుడిగా గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేశామని స్పష్టం చేశారు. ఆమోదం పొందే ముందు అనేక కమిటీల ద్వారా అధికారిక ఆమోదం పొందిన తర్వాత మా ఆహ్వానం మేరకు జానకిరామ్ కు డాక్టరేట్ ప్రదానం చేశామన్నారు. సందర్భానుసారంగా జానకిరామ్ గారికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేయబడ్డాయనీ తెలిపారు. ప్రామాణికత ద్వారా సంపాదించిన ప్రామాణికమైన డాక్టరేట్ గా పరిగణించబదుతుందని అన్నారు. డాక్టరేట్ అవార్డు గ్రహీత జానకిరామ్ అకడమిక్ స్కాలర్షిప్ను ప్రదర్శించి డాక్టరేట్ అవార్డుకు అర్హత సాధించాడని పేర్కొన్నారు. గణనీయమైన గౌరవ డాక్టరేట్ డిగ్రీల గ్రహీత జానకిరామ్ కు అకడమిక్ దుస్తులను అందించడం తో గౌరవ గ్రాడ్యుయేట్లు సముచితమైన పూర్తి-దుస్తుల గౌను ధరించి సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. డాక్టరేట్ అవార్డు డిగ్రీని గౌరవంగా పరిగణిస్తారనీ తెలిపారు. తగిన స్థాయి సాధించిన జానకిరామ్ గారికి శాశ్వతంగా ఇవ్వబడతాయన్నారు. నిర్దిష్ట పరిస్థితులలో జానకిరామ్ గారు నిర్వహించే కార్యాలయ స్వభావం, ప్రవచనం పూర్తి చేయడం రెండింటికీ డాక్టరేట్ అవార్డు డిగ్రీని ప్రదానం చేశామన్నారు. "డాక్టరేట్ అనేది పూర్తి అకడమిక్ డిగ్రీగా పరిగణించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటస్వామి, హర్షవర్ధన్ లు పాల్గొన్నారు

## ఆరోగ్యమే మహా భాగ్యం. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే బికారణం

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఆరోగ్యం కోల్పోయిన తరువాత దాని విలువ తెలుసుకుని దాని గురించి జాగ్రత్త పడటం కాదు. ఆరోగ్యంగా ఉండగానే దానిని జాగ్రత్తగా ఉంచుకోవాలి. అందుకు ఒకే ఒక్క మార్గం ఆహారపు అలవాట్లు మార్చుకోవటం. మన పూర్వీకులు ఇప్పటికీ గట్టిగా ఉన్నారంటే కారణం వారు తీసుకున్న ఆహారమే. ఎటువంటి పురుగుమందులు, రసాయనిక ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా ఎకరాకి 4 లేదా 5 బస్తాలు పండే ఆహారం తిని జీవించారు. మనం చిన్నప్పటి నుండి తినేది రసాయనాలు, పురుగు మందులూ వేసిన ఆహారమే. నిన్న మార్కెట్ నుంచి కొనుగోలు చేసిన ఫ్రూట్స్ రేపటికి సగం వరకు తినడానికి పనికి రాకుండా పోతున్నాయి. అవీ అయినా రుచి లేనివే! ఇప్పటికైనా మేలుకుని మన జీవన విధానాన్ని మార్చుకుందాం. ప్రకృతి సిద్ధంగా ఎటువంటి రసాయనాలూ వాడని ఆహారం తీసుకుందాం. (ఌ)ఆరోగ్యమునకు కేవలం ఔషధములే ప్రధానము కాదు, మంచి మాటలు, మంచి నడత, మంచి చూపులు, మంచి తలంపులు దేహానికి అమృతత్వమును అందించే టానిక్కులు. దుర్భావములూ, దుశ్చింతలూ హృదయములో నింపుకొని ఎన్ని విలువైన ఔషధములు సేవించినప్పటికీ రోగ నివారణ కాదు.(ట) సద్గుణములను అనుభవించి, సదాచారములను ఆచరించి, సచ్చింతనలను సంకల్పించుకుంటే అవి మనకు సరైన ఆరోగ్యాన్ని అందివ్వడమేగాక డాక్టర్లు ఇచ్చే మందులు అద్భుతంగా పనిచేయడానికి ఉపకరిస్తాయి. మరియు ఆత్మానందాన్ని కూడా చేకూరుస్తాయి. (4) నేడు మానవుడు అనేక విధములైన రోగములతో వివిధ క్లేశములు



అనుభవించుటకు కారణం మనస్సుకు సరైన పోషణ లేకనే. శరీరమునకు వివిధ రకములైన రుచికరమైన ఆహారమును అందిస్తున్నాడు. కానీ, మనస్సుకు అవసరమయ్యే ఆధ్యాత్మిక సాధన అనే ఆహారాన్ని అందివ్వడం లేదు. అది లేకనే రోగములన్నీ వచ్చి మీద పడుతున్నాయి. (5) మన తాతలు ప్రకృతి సిద్ధంగా దొరికిన ఆహారాన్ని నిర్భయంగా, నిశ్చింతగా తిన్నారు, ఆరోగ్యముగా జీవించారు. మరి ఈనాడు ఆ పరిస్థితి లేదు. ఒకాయన ఉదయం లేచింది మొదలు మీరు త్రాగగలిగినన్ని నీరు త్రాగండి ఆరోగ్యంగా జీవించండి అంటాడు. ఇంకొకతను మీరు అలా నీరు త్రాగితే కిడ్నీల మీద పని భారం పెరిగి అవి పనికిరాకుండా పోతాయి అంటాడు. ఒకతను మీ ఆరోగ్యం మొత్తం ఉల్లి, వెల్లుల్లి, అల్లం మీద ఆధారపడి ఉంటుంది అంటాడు. ఇంకొక అతను అవి వాడనే వాడవద్దు అంటాడు. ఇలా ఎవరికి తెలిసిన రీతిలో వాళ్లు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. మనం భోజనం ముందు కూర్చోగానే అంతా సందిగ్ధత ఏమి తినాలి? , ఏమి తినకూడదు? అని. మరి ఆనాడు మన పెద్దలు పొలం దగ్గర కష్టపడి పని చేసారు. ఊరగాయ కారంతో కడుపు నిండా తిన్నారు, చివరగా గడ్డపెరుగు లేదా పళ్ళెం నిండా మజ్జిగ పోసుకుని తినేవారు. ఆరోగ్యంగా ఉన్నారు. మరి ఈనాడు డాక్టర్ గారు ఉప్పు కారం వద్దు అంటాడు. నూనె అసలే వద్దు అంటాడు. పెరుగు వద్దు అంటాడు. చికెన్, మటన్ అంతకంటే వద్దు అంటాడు. మరి ఆనాడు మన పెద్దలు ఎలాంటి ఆంక్షలు లేకుండా తిన్నారు, కష్టపడి పని చేసారు, ఆరోగ్యంగా జీవించారు. ఈనాడు చిత్ర విచిత్రమైన తిండి అందుబాటులోకి వచ్చింది. దానితో పాటు జబ్బులూ...

**అంబాల మోహన్ బాబు**

## మానుకోటలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, నివాళులర్పించిన

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్





మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:00 నుండి మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పరేడ్ కమాండర్ అనిల్ ఆధ్వర్యం లో స్మితి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరావరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నం అని ఎస్పీ తెలిపారు. అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఎం చేసిన రుణం తిచుకోలేమనరు. పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారు. లడఖ్ లోని అక్సాయ్చిన వద్ద సముద్ర మట్టానికి 16-18 వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాట్స్ప్రింగ్స్ ప్రాంతం, 1959 అక్టోబర్ 21వ తేదిన లడఖ్ సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న 10మంది సి.ఆర్.పి జవానులు తమకంటే ఎక్కువ సంఖ్యాబలమూ, ఆయుధ బలమూ ఉన్న చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. పూరన్సంగ్, శర్వన్స్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్బు నోర్పులామా, బేగ్రాజ్, మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు. తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించింది. దేశ గౌరవ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులు తమతోటి జవాన్ల కార్యసాధనకు ప్రేరణలౌతారు. వీరు దేశ ఔనత్యాన్ని, వైభవాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టగలుగుతారు. 1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల





పోలీసు ఇన్స్పెక్టర్ జనరళ్ల సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటించాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే) గా జరుపుకుంటున్నాం అన్నారు. మహ బూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలొ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.

## మోడీ డిగ్రీ సర్టిఫికెట్ల కేసులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు



**న్యూఢిల్లీ,:** ప్రధాని మోడీ డిగ్రీ సర్టిఫికెట్ల కేసులో మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మోడీ డిగ్రీపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి గుజరాత్ యూనివర్సిటీ పరువు నష్టం దావా వేసింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం విచారించిన న్యాయస్థానం పిటిషన్ కొట్టేసింది. దీంతో ఆయనపై పరువు నష్టం కేసు విచారణ కొనసాగనుంది. గుజరాత్ యూనివర్సిటీ వేసిన పరువు నష్టం కేసులో భాగంగా గుజరాత్ పోలీసులు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేశారు. దీనిపై కేజ్రీవాల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా.. ఆయన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాజాగా ఇక్కడ కూడా కేజ్రీవాల్‌కు భంగపాటు ఎదురైంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం సోమవారం కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ జరిపింది. వాదోపవాదాల అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. గతంలో ఇలాగే ఆప్ నేత సంజయ్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 2024లో కొట్టివేసినట్లు ధర్మాసనం గుర్తుచేసింది. ఇదిలా ఉంటే సుప్రీం కోర్టులో కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. మోడీ డిగ్రీని యూనివర్సిటీ ఎందుకు బయటపెట్టడం లేదు? ఆ డిగ్రీ నకిలీదా? అని ఆయన ప్రశ్నించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అవమానకరంగా ఉంటే గుజరాత్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కాదు నరేంద్ర మోడీయే పరువు నష్టం దావా వేయాల్సిందని సింఘ్వీ వాదించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలను యూనివర్సిటీకి అవమానకరంగా పరిగణించలేమన్నారు. యూనివర్సిటీ తరఫున భారత సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. సంజయ్ సింగ్ కేసులో ఇచ్చిన తీర్పును ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. యూనివర్సిటీ లాయర్ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం పరువు నష్టం విచారణను కొనసాగించాలని నిర్ణయించింది.

## విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనల్ని ప్రభుత్వం విరమించుకోవాలి



**హైదరాబాద్, :** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల ద్వారా 18,500 కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇవాళ ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. వివిధ మార్గాల్లో ప్రజలపై విద్యుత్ భారం మోపాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. గృహ అవసరాలకు నెలకు 300 యూనిట్లు దాటితే ఫిక్స్ ఛార్జ్ ఐదు రెట్లు పెంచాలని భావిస్తోందని, పది రూపాయలు ఉన్న ఛార్జీని 50 రూపాయలు చేయాలని భావిస్తోందన్నారు. ఇళ్ళల్లో 300 యూనిట్లు దాటడం కామన్ గా మారిందని, విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని మేము ఈఆర్సి చైర్మన్ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. పరిశ్రమలన్నింటిని ఒకే కేటగిరి కిందకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం విధానాలతో రాష్ట్రంలో పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని, ఫాక్స్ కాన్ సంస్థ ఇప్పటికే చెన్నైకి వెళ్ళిందని, రైతులు పూర్తిగా నైరాశ్యంలో ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలనే ఆలోచనపై ఇప్పటి వరకు ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదని, ట్రూ అప్ చార్జీల పేరుతో 12,500 కోట్లు విద్యుత్ సంస్థలు పెంచాలని చూస్తే కేసీఆర్ తిరస్కరించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపిందని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. విద్యుత్ చార్జీలు పెంచితే రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, ప్రజలను అప్రమత్తం చేసేందుకు మేము ఈఆర్సీకి వినతిపత్రం ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. అంతేకాకుండా..'గ్రూప్ 1 పై మా పార్టీ తరపున సుప్రీంకోర్టులో పిటీషన్ వేశాము.. సుప్రీంకోర్టు మా పిటిషన్ ను తిరస్కరించలేదు.. జీవో 29 ద్వారా నష్టం జరుగుతుందని మేము ముందే చెప్పాము.. ప్రశాంతంగా జరగాల్సిన గ్రూప్ 1 పరీక్షలు గందరగోళంలో జరుగుతున్నాయి.. 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేసీఆర్ జీఓ తీసుకువచ్చారు.. మేము తెచ్చిన జీవో 55 బలహీన వర్గాలకు అనుకూలంగా ఉంది.. జీవో 29పై హైకోర్టులో ఇంప్లీడ్ అవుతాము.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చింది నిరుద్యోగులు.. నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వెళ్లి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.. నేను జర్నలిస్టులను అవమానించలేదు.. మూసీని పురిటిలోనే దామగుండంలో చంపే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారు.. బండి సంజయ్ కి రేవంత్ రెడ్డి రహస్య మిత్రుడు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై రైడ్ జరిగితే ఇప్పటి వరకు ఈడీ నోట్ ఇవ్వలేదు.. బీఆర్ఎస్ వున్నప్పుడు రాష్ట్రంలో ఒక్క సంఘటన జరగలేదు.. కాంగ్రెస్ వచ్చాక ఘటనలు జరుగుతున్నాయి.. ముత్యాలమ్మ గుడిపై దాడి జరిగితే నేను ట్వీట్ చేస్తే.. ప్రభుత్వం నాకు శాంతి భద్రతల కిందకు వస్తుందని నోటీసు పంపింది రేవంత్ రెడ్డికి సిగ్గుంటే నువ్వు రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు రావాలి' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కష్టంలో ఉన్న ఆటో డ్రైవర్ కు తోడుగా నిలిచిన తోటి డ్రైవర్లు

ఆటో వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి)జిల్లా నాయకులు

మర్రి కృష్ణ మరియు వారి బృందం.



కొత్తగూడెం(**గౌతమ్ న్యూస్**): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం కు చెందిన డ్రైవర్ రాజేష్ కు అకస్మాత్తుగా గుండెకు సంబంధించిన ఇబ్బంది తో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అయితే రాజేష్ కొంతకాలం ఆటో నడపలేదని గ్రహించి, కుటుంబపోషణ భరమవుతుందని తెలుసుకొన్న తోటి డ్రైవర్లు ఆ కుటుంబానికి బియ్యం, చిల్లర సామాన్లు దాతల సహాయంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి(ఆటో వర్కర్స్ యూనియన్) జిల్లా నాయకులు మర్రి కృష్ణ, నాయకులు బబ్జాని ,మాటేటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


## రైతు సంక్షేమ ప్రభుత్వమంటే కాంగ్రెస్సే

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న జిల్లా(**గౌతమ్ న్యూస్**): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి" వేములవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడు తూ.. రైతును రాజు చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని, పేర్కొన్నారు. సన్న రకం వడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు.

# ఎర్ర తివాచీ..!




రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పెట్టుబడిదారులను రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నామని సి.ఎం చంద్రబాబు నాయుడు పిలుపునిస్తూ రాష్ట్రంలో వ్యాపార అనుకూల ప్రభుత్వం ఉందని చెప్పడం ద్వారా కార్మిక, ఉద్యోగుల పట్ల సర్కారు ఎటువంటి వైఖరి తీసుకుంటుందో చెప్పకనే చెప్పినట్టయింది. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో సమగ్ర సంప్రదింపుల ఆధారంగా రూపొందిచామని, దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను తాము నిర్మించబోతున్నట్లు గొప్పగా చెప్పారు. వ్యక్తిగతంగా తాను పెట్టుబడులు పెట్టేవారికి హామీ ఇవ్వాలనుకుంటున్నానని, దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముఖ్యంగా మన రాష్ట్రంలో ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదంటూనే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చేవారి కోసం ఎదురు చూస్తున్నట్లు సిఎం చెప్పడం ఈ ప్రభుత్వ ప్రాధాన్యతను విడమర్చింది. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండేదనీ తమ ప్రభుత్వం ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదాన్ని ఎత్తుకుందని ఇంతకు ముందే ఆయన ప్రకటించడం పెట్టుబడిదార్లకు భరోసా కల్పించడానికే! ముఖ్యమంత్రి ప్రకటనకు వేగంగా స్పందించిన ఎ.పి ఛాంబర్స్ స్తోత్ర పాఠాలు పాడడం ఆశ్చర్యకరం కాదు. ప్రభుత్వం ఆమోదించిన ఆరు కొత్త పాలసీలతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, ఇప్పటి వరకూ వచ్చిన పాలసీలకంటే అత్యంత మెరుగైనవని పేర్కొన్నారు. ముఖ్యంగా పీపుల్ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పిపిపిపి) పద్ధతిలో తీసుకువస్తున్న ప్రైవేటు పారిశ్రామిక పార్కులు రాష్ట్రంలో తిరుగులేని అధ్యాయాన్ని సృష్టిస్తాయని ఆనందం వ్యక్తం చేయడం ప్రజల సంపద పెట్టుబడిదార్ల పరం అవుతుందనే! పార్కుల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, ఇది పారిశ్రామిక వేత్తలకు కొత్త ఉత్సాహాన్ని నింపుతుందనడంలో సందేహం లేదని వివరించారు. ప్రసుత్తం ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పెరుగుతోందని, దీని ప్రభావం ఎ.పి లోనూ ఉందన్న నగ సత్యాన్ని వారు చెప్పక తప్పలేదు. అయితే నూతన పాలసీల వల్ల ఉపాధి పెరుగుతుందని చెప్పడం డొల్లతనమే. ప్రస్తుత ఎనర్జీ పాలసీలో పెట్టుబడిదారులకు అనేక సానుకూల అంశాలు ఉన్నాయని, సోలార్ ఎనర్జీకి 25 శాతం, గ్రీన్ హైడ్రోజన్‌కు 30 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించడంపట్ల వారు ఉబ్బి తబ్బిబ్బయారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని, ఆ తర్వాతే తుది రూపం ఇవ్వాలన్న డిమాండ్లు న్యాయసమ్మతమైనవి. 20 లక్షల ఉద్యోగాలతో పాటు రూ.30 లక్షల కోట్లు పెట్టుబడులు రాబోయే ఐదేళ్లలో వస్తాయని చెప్పారు కానీ గతంలో విశాఖలో జగన్ మోహన్ రెడ్డి సమావేశం పెట్టి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రకటించినా వాస్తవంగా వచ్చిన పెట్టుబడులెన్నో, ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందీ ఎవరూ చెప్పలేదు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినా డిఎస్‌సి ఊసే లేదు. రాష్ట్రంలో 2.50 లక్షల ఎకరాలను సెజ్ పేర సేకరించారని, నేటికీ ఇవన్నీ ఖాళీగానే ఉన్నాయి. వాటిలో పరిశ్రమలనైనా నెలకొల్పాలి లేదా తిరిగి రైతులకు ఇచ్చేయాలి. 2008లో ఏర్పడిన కాకినాడ సెజ్‌లో నేటికీ ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదు. ప్రకృతి వనరులను కార్పొరేట్ల పరం చేసేందుకే కేంద్రంలోని మోడీ పనిచేస్తుండగా ఇక్కడి కూటమి సర్కారు కూడా ఆ బాటనే సాగడం దారుణం. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోవున్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజల ఆమోదం లేకుండానే వందల ఎకరాలను ఆదానీకి కట్టబెట్టాలని చూస్తున్నారు. విశాఖ సెజ్‌లో రాత్రికి రాత్రి లాకౌట్ ప్రకటించడంతో 1000 మంది కార్మికులు వీధిన పడ్డారు. హిందూపురం, కాకినాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో వేలాది మంది మహిళలు 14 గంటల పాటు పని చేస్తున్నా కనీస వేతనాలు ఇవ్వడం లేదు. ఇలా చెబుతూ పోతే కార్మికుల కష్టాలెన్నో! ఉన్న పరిశ్రమలు మూత పడుతుంటే కొత్త పరిశ్రమలు ఎక్కడి నుంచి వస్తాయన్నది మరో ప్రశ్న. ఏది ఏమైనా ప్రభుత్వం కష్ట జీవులకు రక్షణ కల్పించే విధానాలు చేపట్టాలే తప్ప శతకోటీశ్వరులకు సేవ చెయ్యడం తగదు.

# నిరాశ వద్దు - నైపుణ్యమే హద్దు



దేశంలో యువకుల్లో 25% మంది చదువు, శిక్షణ, కొలువులు లేకుండా కొట్టుమిట్టాడుతున్నట్టు ఇటీవల నిర్వహించిన అధ్యయనాల ద్వారా వెల్లడైంది. వీరిలో అమ్మాయిలైతే 38.1% వరకు ఉన్నట్టు తేలింది. ఏం చేయకుండా వీరంతా ఎలా గడుపుతున్నారు? అని పరిశీలిస్తే ఇంటిపనుల్లో తలమునకలై ఉండడమో, లేక నిరాశా నిస్పృహల్లో కుంగిపోతుండడమో కనిపిస్తోంది. ఇటువంటి వారికి సాంకేతిక నైపుణ్యం అందించే అవకాశాలు ఇప్పుడు ఎన్నో ఉంటున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకుంటే ఉపాధికి లోటు ఉండదు. అవసరాలకు తగినట్టు సాంకేతిక నైపుణ్యం లభిస్తుంది. ఈ ఆధునిక సాంకేతిక యుగంలో డ్రోన్ల వినియోగం గురించి తెలియని వారుండరు. రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌గాజా హమాస్ యుద్ధాలలో డ్రోన్లతో దాడులు విపరీతంగా సాగుతుండడం ప్రత్యక్షంగా చూస్తున్నాం. రణ రంగానికే కాదు, సరిహద్దుల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్ల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. సినిమాటోగ్రఫీ, పైప్‌లైన్లు, ఆనకట్టల తనిఖీలు, ఇతర సర్వేలన్స్‌లకు డ్రోన్లు వినియోగమవుతున్నాయి. ఈ డ్రోన్లు ఆన్‌బోర్డ్ కెమెరాలతో అమర్చి వినియోగిస్తే లైవ్‌ను నేరుగా ఆపరేటర్ డివైస్‌కు అంటే గాగుల్స్‌కు లేదా స్మార్ట్ ఫోన్లకు పంపిస్తాయి. సకాలంలో కచ్చితంగా లక్ష్యాలను గుర్తిస్తాయి. హైదరాబాద్, బెంగళూరుకు చెందిన కొన్ని స్టార్టప్‌లు ఇప్పుడు డ్రోన్ల తయారీయే కాకుండా, యువతకు డ్రోన్లు నడపడంలో పైలట్లుగా శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకం విరివిగా సాగుతున్నందున డ్రోన్ పైలట్లుగా యువతకు ఉపాధి మార్గాలు పుష్కలంగా ఉంటున్నాయి. విత్తనాలు జల్లడం నుంచి రసాయనాలను పిచికారీ చేయడం వరకు అన్ని పనులను డ్రోన్లచే చేయిస్తున్నారు. అయితే డ్రోన్లను నడిపే పైలట్లుగా శిక్షణ పొందడం తప్పనిసరి. డ్రోన్ల పైలట్లుగా శిక్షణ ఇచ్చే సంస్థలు హైదరాబాద్, బెంగళూరులో ఉన్నాయి. పొలాల్లో రసాయన మందులు జల్లడానికి డ్రోన్లను నడిపే పైలట్లకు నెలకు రూ. 60 వేలు వరకు ఆదాయం లభిస్తుంది. అయితే డ్రోన్ పైలట్లకు డిమాండ్ బాగా ఉన్నప్పటికీ వీరి సంఖ్య చాలా తక్కువగాఉంటోంది. ప్రస్తుతం దేశం మొత్తం మీద 24000 మంది మాత్రమే రిజిస్టర్డ్ పైలట్లు ఉన్నారు. కానీ వీరి అవసరం లక్షల్లో ఉంది. సప్లయి, డిమాండ్ల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటోందని హైదరాబాద్‌కు చెందిన డ్రోన్ల పైలట్ శిక్షణ సంస్థ మారట్ డ్రోన్స్ కో ఫౌండర్, సిఇఒ వి ప్రేమ్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో లక్ష డ్రోన్లు ఆపరేషన్‌లో ఉన్నాయి. కానీ 2027 నాటికి వివిధ రంగాలకు ఈ డిమాండ్ సంఖ్య మిలియన్‌కు చేరుకుంటుంది. ఈ విధమైన అభివృద్ధి కనిపిస్తున్నా నైపుణ్యం కలిగిన డ్రోన్ పైలట్ల కొరత తీవ్రంగానే ఉంటోందని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డ్రోన్ నిబంధనలు 2021 ప్రకారం ఎవరైనా సరే చిన్నపాటి నుంచి మధ్యతరహా వాణిజ్యపరమైన డ్రోన్‌పై విహరించాలంటే రిమోట్ పైలట్ సర్టిఫికేషన్, లైసెన్సు కలిగి ఉండాలి. ప్రతి డ్రోన్‌కు ఏకైక సీరియల్ నంబర్ ఉంటుంది. కానీ ఆపరేషన్‌లో ఉంటున్న చాలా డ్రోన్‌లకు ఈ నంబర్లు ఉండడం లేదు. రిజిస్టర్ అయిన డ్రోన్లు కన్నా రిజిస్టర్ కాని డ్రోన్ల సంఖ్యే ఐదు నుంచి పదింతలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ డిమాండ్‌ను నెరవేర్చడం కోసం మారట్ డ్రోన్లు, ఇతర కంపెనీల డ్రోన్లు సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి పనిచేయడం ప్రారంభించాయి. ముఖ్యంగా వ్యవసాయంలో రోజూ వివిధ పనులకు లక్షల డ్రోన్లు అవసరమవుతున్నాయి. హైదరాబాద్ డ్రోన్ శిక్షణ సంస్థలు అనేకం పుట్టుకొస్తున్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చరల్ యూనివర్శిటీతో మారట్ డ్రోన్ అకాడమీ భాగస్వామ్యం చెంది డ్రోన్ ట్రయినింగ్ అకాడమీని నడుపుతోంది. ఇది కాక, తెలంగాణ అకాడమీ, ఇండియా డ్రోన్ అకాడమీ, ద్రోణాచార్య వంటి సంస్థలు కూడా ఉంటున్నాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు రైతులను, వుమెన్ సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులను, యువ రైతులను, వ్యవసాయ పట్టభద్రులను సాధికారత చేయడంపై దృష్టి పెట్టాయి. వ్యవసాయానికి సంబంధించి డ్రోన్ టెక్నాలజీలో మంచి సామర్థం పెంపొందించడమే ఈ శిక్షణ లక్ష్యం. ఇంతవరకు 700 డ్రోన్ పైలట్లు తమ శిక్షణ పూర్తి చేసుకున్నారని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. డ్రోన్ ఏవియేషన్, పేలోడ్ వంటి అడ్వాన్స్‌డ్ ఆపరేషన్స్, స్ప్రేయింగ్ సిస్టమ్స్ తదితర అంశాల్లో శిక్షణ సమగ్రంగా ఇస్తారు. అగ్రికల్చర్ నుంచి మైనింగ్, కన్‌స్ట్రక్షన్ రంగాల వరకు గ్రాడ్యుయేట్లకు ఇందులో నెలకు రూ. 60 వేలు నుంచి రూ. 70 వేలు వరకు ఆదాయం లభిస్తుంది. శిక్షణ పొందిన పైలట్లు డ్రోన్ల కోసం రూ. 6 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. రైతులు వీటిని ట్రాక్టర్ల మాదిరి బాడుగకు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. రసాయన మందులు చల్లడానికి సాధారణంగా తీసుకున్న సమయం కూడా డ్రోన్ల వినియోగం వల్ల చాలా తగ్గుతుంది. అదీకాక రైతులకు రసాయనాల ప్రభావం నుంచి ఆరోగ్యానికి ముప్పు తప్పుతుంది.

# ఉన్నత అవకాశాలకే విదేశీవలస



మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ (తిరువనంతపురం) సర్వే ప్రకారం 2023లో కేరళ నుంచి విదేశాలకు ఉన్నత చదువులకోసం 2.5 లక్షల మంది విద్యార్థులు వలస వెళ్లారు. దేశం మొత్తం మీద విదేశాలకు వెళ్లిన మొత్తం విద్యార్థుల సంఖ్యలో కేరళ విద్యార్థుల సంఖ్యే 20% వరకు ఉంటోందని తేలింది. కేరళ నుంచి ఇంత భారీ ఎత్తున విద్యార్థులు వలస వెళ్లడానికి దారి తీసే పరిస్థితులు ఏమిటి? ఈ విధమైన పరిస్థితి కేరళ రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక అంశాలపై విపరీత ప్రభావం చూపిస్తుంది. ఏ దేశంలో ఉపాధికి, ఉద్యోగాలకు అవకాశాలు పుష్కలంగా ఉంటాయో, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కడ ప్రోత్సాహకర వాతావరణం ఉంటుందో అక్కడకు ప్రజలు వలస వెళ్లడం సహజం. అలాగే విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు భారీ ఎత్తున అవకాశాలు ఉంటున్నందున విద్యార్థుల వలస విశేష సంఖ్యలో కొనసాగుతోంది. కేరళలో విద్యావంతులు ఎక్కువే. నిరుద్యోగమూ ఎక్కువే. ఉద్యోగాలను ఆశిస్తూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల్లో 2023లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి సంఖ్య 29 లక్షలు దాటింది. వీరిలో ఎస్ఎస్ఎల్‌సి లేదా అంతకన్నా ఎక్కువ చదువుకున్న వారి సంఖ్య 23 లక్షల వరకు ఉంది. సాంకేతికంగా అర్హత కలిగిన వారు 3.5 లక్షలకు పైబడి ఉన్నారు. దీనికి తోడు యూనివర్శిటీల చదువులు పూర్తి చేసుకుని ఏటా లేబర్ మార్కెట్‌లోకి చేరుతున్న వారి సంఖ్య మరో లక్ష వరకు ఉంటోంది. మరోవైపు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న వారి సంఖ్య 20 లక్షలు దాటింది. అలాంటి గెస్ట్ వర్కర్లు ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉంటారు. కానీ నిరుద్యోగులైన విద్యావంతులు మాత్రం ఏపని అయినా చేయడానికి సిద్ధంగా ఉండరు. వీరు తమ సామాజిక హోదాకు తగ్గట్టు ఎక్కువ వేతనం అందించే సుస్థిరమైన ఉద్యోగాలను ఆకాంక్షిస్తుంటారు. అయితే అలాంటి ఉద్యోగాలు చాలా తక్కువగా ఉండటంతో నిరుద్యోగులు అలాగే ఉండిపోతున్నారు. మొత్తం మీద వలస విద్యార్థులు ముఖ్యంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లడానికి ముందు వరుసలో ఉండడం పరిపాటి. ఈ దేశాల్లో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీగా లభించే అవకాశాలు పుష్కలంగా ఉండడమే ఈ ఆకర్షణకు కారణం. కేరళలో ఇచ్చే వేతనం కన్నా అనేక రెట్లు వేతనం విదేశాల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు అమెరికాలో పనిచేసే ఒక నర్సు నెలకు రూ. 4,00,000 వరకు సంపాదిస్తోంది. దీనికి తోడు విలాసవంతమైన నివాసం, కార్లు, అత్యంత ఆధునికమైన పరికరాల వినియోగం కేరళలో ఉండే తమ తల్లిదండ్రులకు అందేలా చేస్తోంది. విదేశాల్లో ఈ విధంగా సంపాదించే వేతనాల్లో కనీసం పదోవంతైనా కేరళలోని నర్సుకు దక్కడం లేదు. కలలోనైనా అలాంటి విలాస జీవనం ఊహించే అవకాశం కలగదు. నర్సులే కాదు, దాదాపు అన్ని కేటగిరీలకు చెందిన వర్కర్లు కేరళలో తమ వేతనాలతో అలాంటి విలాసవంత జీవితాన్ని కలగనడానికైనా అవకాశమే ఉండదు. వలస వెళ్లిన వారి కుటుంబాలు కేరళలో అత్యంత విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. ఈ కుటుంబాల యువకులు, కుర్రాళ్లు సాధారణంగా తమకు తాము విలాసవంతమైన జీవితాన్నే కోరుకుంటారు. అలాంటి బంగారు స్వప్నాలు వారిని విదేశాలకు వెళ్లి చదువుకోడానికి, అక్కడే ఉద్యోగాలు చేయడానికి దోహదం చేస్తున్నాయి. అయితే చాలా మందికి విదేశాలకు వలస వెళ్లడం పూలబాట కాకపోవచ్చు. అమెరికా ఇటీవల తీసుకున్న నిర్ణయం భారతీయ కుటుంబాలకు చెందిన వేలాదిమంది పిల్లల భవిష్యత్తు త్రిశంకు స్వర్గంగా ఉంటోంది. చిన్నవయసులో తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వచ్చినవారు అక్కడే పెరిగి, చదువులు పూర్తి చేసుకుని తమకు 21 ఏళ్లు రాగానే అమెరికా ప్రభుత్వం వారిని స్వదేశానికి దయచేయండి అని చెప్పడం వివాదాస్పదంగా తయారైంది. ఇక తెలుగు రాష్ట్రాల విద్యార్థుల పరిస్థితిని పరిశీలిస్తే అమెరికాలో భారతీయ విద్యార్థుల్లో 12.5 శాతం మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన తెలుగువారే ఉన్నారు. అందువల్ల ఎవరైనా తెలుగు రాష్ట్రాల నుంచి కొత్తగా అమెరికాకు వస్తే తమ చుట్టూ తెలుగువారే ఎక్కువగా కనిపిస్తుండటంతో వారు విదేశాల్లో ఉన్నామన్న భావన కన్నా స్వంత రాష్ట్రాల్లోనే ఉన్నామన్న అనుభూతి కలుగుతోంది. అమెరికాలో తెలుగు మాట్లాడే జనాభా 2016లో 3,20,000 నుండి 2024 నాటికి 1.23 మిలియన్‌కు పెరిగింది. అమెరికా సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా కాలిఫోర్నియాలో అత్యధికంగా తెలుగు మాట్లాడే జనాభా దాదాపు 2,00,000 వరకు ఉంది. ఇప్పుడు అమెరికాలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో 11 వ స్థానంలో తెలుగు ఉంది.

## ముత్యాలమ్మ టెంపుల్ ఎపిసోడ్‌లో పూర్తి స్థాయి విచారణ జరగాలి



**హైదరాబాద్, :** హైదరాబాదులోని శ్రీ ముత్యాలమ్మ దేవి ఆలయం వద్ద శనివారం ఆలయ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున గుమిగూడిన ఆందోళనకారులపై తెలంగాణ పోలీసులు లాఠీచార్జి చేశారు . తెలంగాణలోని హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), భజరంగ్ దళ్ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నిరసనలకు పలు హిందూ సంస్థలు మద్దతు తెలిపాయి. అయితే.. తాజాగా ఎంపీ రఘునందన్ రావు డీజీపీని కలిసి ఈ వ్యవహారంపై లోతైన విచారణ అవసరమని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ముత్యాలమ్మ టెంపుల్ ఎపిసోడ్ లో పూర్తి స్థాయి విచారణ జరగాలని, సంఘ విద్రోహ శక్తులు, స్లీపర్ సెల్స్ ఏవైనా కుట్రలు చేస్తున్నాయా..? అని ఆయన ప్రశ్నించారు. ముత్యాలమ్మ టెంపుల్ కు సమీపంలో స్లీపర్ సెల్స్ కు శిక్షణ అని, మునవర్ అనే వ్యక్తి ఎవరు..? ఎక్కడించి వచ్చారు.? ఇంటిలిజెన్స్ ఏం చేస్తోంది..? అని రఘునందన్ రావు అన్నారు. అక్కడ పర్సనల్ డెవలప్ మెంట్ క్లాసులు జరుగుతున్నాయా..? లేక స్లీపర్ సెల్స్ కు శిక్షణ ఇచ్చారా..? స్లీపర్ సెల్స్ ఓపెన్ సెల్స్ గా మారితే పరిస్థితి ఏంటి..? అని ఆయన ప్రశ్నించారు. నెలల తరబడి శిక్షణ కార్యక్రమాలు జరుగుతుంటే ఇంటిలిజెన్స్, లా అండ్ ఆర్డర్ పోలీస్ వ్యవస్థ ఏం చేస్తోందని, తెలంగాణలో 3 మాసాల వ్యవధిలో 15 మందిరాల మీద దాడులు జరిగాయని, ముత్యాలమ్మ గుడి దగ్గర ర్యాలీ చేస్తే పోలీసులు అరెస్ట్ లు చేస్తున్నారు, అక్రమ కేసులు బనాయిస్తున్నారు. లాఠీ ఛార్జ్ చేస్తున్నారన్నారు రఘునందన్ రావు. హిందువులే పోలీసులపై దాడి చేసినట్లు కొంత మంది అధికారులు వీడియోలు రిలీజ్ చేయడం పద్ధతి కాదని, భాగ్యనగర ప్రశాంతతను కాపాడాలన్నారు. సమగ్ర విచారణ జరగాలని డీజీపీని కోరడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మునావర్ లాంటి వాళ్ళు నెలల కొద్ది శిక్షణ ఇస్తున్నా ఇంటలిజెన్స్ అధికారులు ఏం చేస్తున్నారు..? అని, ముత్యాలమ్మ గుడి ఘటన పోలీసు ఇంటలిజెన్స్ వైఫల్యమే కారణమన్నారు.

## మూలపేట పోర్టు నిర్మాణ పనులు పునఃప్రారంభం




**అమరావతి,:** శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు నిర్మాణ పనులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పునఃప్రారంభించారు. 2014-19లో భావనపాడు పోర్టు కోసం టెండర్లు సైతం పిలిచామని.. ప్రభుత్వం మారడంతో మూలపేటకు పోర్టును మార్చారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం అనేది కంటిన్యూ కార్యక్రమం అని ఆయన తెలిపారు. అలా అమలు చేయకపోతే ఎంతో నష్టం ఉంటుందన్నారు. పోలవరానికి కేంద్రం జాతీయ హోదా ఇచ్చిందన్నారు. పోలవరాన్ని మూలన పడేశారన్నారు. ఇదంతా ప్రజల డబ్బు అని.. ఇక్కడ భావన పాడు నుంచి మూలపేటకు పోర్టు మార్చారన్నారు. ఇక్కడ కొంత పనులు అయ్యాయిని.. ప్రజాధనం వృధా కాకూడదని చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఇక్కడే ప్రాజెక్ట్ పూర్తి అవ్వాలని సీఎం నిర్ణయించారని తెలిపారు. కేంద్రం ఉప్పు ల్యాండ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయిస్తామని చెప్పిందన్నారు. BPCL పెట్రో కంపెనీలు ఏర్పాటు చేయమని కోరామన్నారు. 6 నెలలకు ముందే భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి చేస్తామన్నారు. స్థానికులకే ఉద్యోగాలు ఇస్తామన్నారు. ప్రతీ 50 కిలో మీటర్లుకు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. 2025 జూన్ 12కి షిప్ తీసుకురావాలని చెప్పామన్నారు. మూలపేట, విష్ణు చక్రం గ్రామాలు ఇక్కడనుండి తరలించాలన్నారు. గతంలో వారందరికి అన్యాయం చేశారని.. వారికి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పోర్టు చుట్టూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. లిక్కర్, ఇసుక పాలసీ లు అద్భుతమైన పాలసీలు అని మంత్రి పేర్కొన్నారు. గతంలో అంతా జగనే అని.. లిక్కర్‌లో కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. 6 రోజుల్లో 600 కోట్లు వచ్చాయని.. 5 సంవత్సరాలకు ఎంత రావాలి ఆలోచించాలన్నారు. 2 వేల కోట్లు అప్లికేషన్లలో ఆదాయం వచ్చిందన్నారు. ఎవరూ అమలు చేయడం లేదు.. ఇది పబ్లిక్ పాలసీ అని తెలిపారు. ఇసుకంతా.. జగన్ దోచుకున్నాడంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఉచిత ఇసుక ఇస్తున్నామని.. సీనరేజి సమస్య ఉండకుండా.. సీనరేజి రద్దు చేశామన్నారు. 300 కోట్లు నష్టం వచ్చినా సీనరేజి రద్దు చేశామన్నారు. ట్రాక్టర్ ఉంటే ఎవరైనా ఇసుక తెచ్చుకోవచ్చన్నారు. ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు ఎవరైనా అపితే యాక్షన్ తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుర్లలో సమస్య గత ప్రభుత్వ పాపమేనన్నారు. ఐదేళ్లలో గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. గుర్లలో వాటర్ కలుషితం అయ్యిందంటున్నారని.. సీనియర్ ఐఏఎస్‌తో విచారణ జరిపిస్తున్నామన్నారు.

## ఉగ్రవాదంపై పోరులో దేశం ఏకమైంది: రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ,:** జమ్మూకశ్మీర్‌లోని గందర్‌బల్‌లో ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. మెస్‌లో భోజనం చేస్తున్న కార్మికులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఓ డాక్టర్‌తో సహా ఏడుగురు చనిపోయారు. ఈ ఉగ్రదాడిపై తాజాగా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని గందర్‌బల్‌లో జరిగిన ఉగ్రదాడిలో వైద్యుడు, వలస కూలీలు సహా పలువురిని చంపడం చాలా పిరికి పని అని, క్షమించరాని నేరమని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదుల ఈ దుస్సాహసం జమ్మూకశ్మీర్‌లో జీవన విధానాన్ని, ప్రజల విశ్వాసాన్ని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయదని రాహుల్ గాంధీ అన్నారు. ఉగ్రవాదంపై పోరులో దేశం మొత్తం ఏకమై ఉందని ఉద్ఘాటించారు. ఇక ఈ విషయంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా తాజాగా ఈ దాడిని ఖండించారు. గందర్‌బల్ జిల్లాలోని గుండ్ ప్రాంతంలో సొరంగం నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ కంపెనీ కార్మికుల శిబిరాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారని గడ్కరీ తెలిపారు. ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో నలుగురు కార్మికులు, ఒక వైద్యుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో, జమ్మూకశ్మీర్‌లోని సోనామార్గ్‌లోని గగాంగీర్‌లో కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులో నిమగ్నమై ఉన్న అమాయక కార్మికులపై జరిగిన ఉగ్రదాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని గడ్కరీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో అమరులైన కార్మికులకు నా వినయపూర్వకమైన నివాళులర్పిస్తున్నాను. ఇంకా వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని పార్థిస్తున్నట్లు ఆయన రాసుకొచ్చారు.

## హడావుడిగా గుర్ల టూర్ ముగించుకున్న డిప్యూటీ సీఎం పవన్!



**అమరావతి,:** విజయనగరం జిల్లా గుర్లలో నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. స్థానిక పీహెచ్‌సీలో డయేరియా బాధితులను ఆయన పరామర్శించారు. వ్యాధి వ్యాప్తి, కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుర్లలో బాధిత కుటుంబాలతో ఆయన మాట్లాడారు. అయితే డిప్యూటీ సీఎం పవన్ హడావుడిగా గుర్ల టూర్ ముగించుకున్నారు. ఇన్ ఫిల్టరైజేషన్ పాయింట్ వద్ద అడుగుపెట్టిన ఆయన.. పీహెచ్‌సీలో బాధితులను చూశారు. గ్రామ ప్రజలతో మాత్రం ఎక్కువగా మాట్లాడలేదు. అధికారులను దగ్గరకు తీసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నేతలను పక్కన పెట్టారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలను సైతం పవన్ బృందం దూరం పెట్టింది. పవన్ అభిమానులను అదుపు చెయ్యలేక పోలీసులు చేతులెత్తేశారు. భారీగా అభిమానులు ఉండడంతో మూడు కుటుంబాలతో మాత్రమే డిప్యూటీ సీఎం మాట్లాడారు. దాంతో కొందరు అసంతృప్తికి గురయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ ఓ గంటలోనే గుర్ల టూర్ ముగించుకున్నారు. అంతకుముందు నెల్లిమర్ల మండలం ఎస్ఎస్ఆర్ పేట వద్ద తాగునీటి పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఇక సాయంత్రం విజయనగరం కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించనున్నారు.

# మేధకు 'కృత్రిమ' గ్రహణం



మేధ మనిషికి ఒక వరంబీ అది ఒక్కోసారి గంద్రగోళంతో నిండడం ఒక శాపం. మేధ సవ్యంగా, స్పష్టంగా పనిచేసిప్పుడు మనిషి ఎన్నో అద్భుతాలు సృష్టించగలడుబీ అది అయోమయపు డొంకలా, బంకలా మారి వెర్రితలలు వేసినప్పుడు వాటిని తనే కూలదోసుకుని, తనూ పడిపోగలడు. కృత్రిమ మేధగా మనం అనువదించుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' మనిషి మేధ సృష్టించిన మహాద్భుతాలలో ఒకటి. ఆ కృత్రిమ మేధ తన సృష్టికి మూలమైన మనిషిలోని సహజ మేధను హరించి, తనే అసలు మేధగా మారబోతోందా!? ప్రస్తుతం మానవాళి ముఖాన వేలాడే ఓ ఆసక్తికరమైన ప్రశ్న ఇది. 'కృత్రిమ మేధ' ఈరోజున సర్వత్రా చర్చనీయమవుతున్న సాంకేతికాద్భుతం. ఆశాభావాన్ని మించి అది ఆందోళనను రేపడం చూస్తున్నాం. ఇంకోవైపు, అది ఆవిష్కరించే ఫలితాలకు ఆశ్చర్య చకితులమూ అవుతున్నాం. సృష్టికి ప్రతిసృష్టి అనే పౌరాణిక ఊహకు అత్యధునాతన ఉదాహరణ ఇదే. ఇది కృత్రిమమైన కాలో, చెయ్యో అమర్చుకోవడం కాదు, ఏకంగా కృత్రిమ మేధనే తెచ్చి అతికించుకోవడం. మనిషి తన మేధతో చేసే పనులన్నీ కృత్రిమ మేధతో చేయిస్తున్నాడు. సాహిత్య రంగంలోనే చూడండి... ఓ నాలుగైదు వాక్యాల కవితనిచ్చి దానిని కథగా మార్చమని అడిగితే కృత్రిమ మేధ క్షణాలలో మార్చి చూపిస్తోంది. గహనమైన ఓ బృహద్గ్రంథం పేరు మాత్రం ఇచ్చి అందులోని సారాంశాన్ని నాలుగైదు పేరాలలో చెప్పమని అడిగితే చటుక్కున చెబుతోంది. అంతే అవలీలగా, అవ్యవధిగా ఒక భాష నుంచి ఇంకో భాషకు తర్జుమా చేసి అందిస్తోంది. ఆకాశమే హద్దుగా ఏదైనా చేయగలుగుతోంది. అదింకా పూర్తిగా నిర్దుష్టతను, నిర్దిష్టతను తెచ్చుకుని ఉండకపోవచ్చు. కానీ, తెచ్చుకునే రోజూ ఎంతో దూరంలో లేదనిపిస్తోంది. అదే జరిగి, మనిషి కృత్రిమ మేధకు పూర్తిగా దాసోహమై క్రమంగా తన సహజ మేధను కోల్పోయే పరిస్థితి వస్తుందాబీ కృత్రిమ మేధే సహజ మేధగా మారుతుందా? ఆసక్తి కన్నా ఎక్కువగా భయాన్ని రేపుతున్న ప్రశ్నలివి. కృత్రిమ మేధే సహజ మేధ కన్నా నాణ్యమైనదయ్యే అవకాశమూ లేకపోలేదు. ఎందుకంటే, సహజ మేధలో ఉండే గంద్రగోళం అందులో ఉండదు. అది ఎల్లవేళలా సూటిగా, స్పష్టంగానే కాదుబీ సహజ మేధకు సాధ్యం కానంత సత్వరంగా పనిచేస్తుంది. సహజ మేధలా అది అలసిపోవడం,మందగించడం లాంటివి ఉండవు. మనిషి అటువంటి కృత్రిమ మేధపై మరీ ఎక్కువగా ఆధారపడితే ఏమవుతుంది? లక్షల సంవత్సరాల మానవ అస్తిత్వంలో నిరుపయోగాలుగా మిగిలిన అపెండిక్స్, తోకఎముక లాంటి తొమ్మిది శరీర భాగాల సరసనే అతని సహజ మేధ కూడా చేరుతుందా?! ఇది మరీ విపరీత ఊహ అనుకున్నా, సహజ మేధ పదును తగ్గే ప్రమాదం మాత్రం తప్పకుండా ఉంటుంది. వివిధ సాంకేతిక సాధనాల వినియోగం దరిమిలా ఇతర శరీరభాగాల విషయంలో ఇప్పటికే మనకది అనుభవంలోకి వచ్చింది కూడా! ఇటీవలి మరో సాంకేతికాద్భుతమైన ఇంటర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాలనే చూడండిబీ సహజ మేధకు పనీ, పదునూ తగ్గుతున్న ఆనవాళ్ళు వాటిలో ఇప్పటికే కనిపిస్తున్నాయి. నేటి శాస్త్రవిజ్ఞాన ఆవిష్కరణలన్నీ యూరప్ వేదికగా మతనిర్బంధాల నుంచి సహజ మేధ బయటపడి సాంస్కృతిక పునరుజ్జీవన రూపంలో సంపూర్ణ వికాసం చెందుతూ వచ్చిన ఫలితాలేనని మనకు తెలుసు. మన దగ్గర ఉపనిషత్తుల కాలం అలాంటి వికాసాన్ని చూసింది. ఏదైనా ఒక అంశాన్ని అన్ని కోణాల నుంచీ కూలంకషంగా, సవిమర్శకంగా పరిశీలించడం, చర్చించడం, వ్యక్తీకరించడం అనే క్రమశిక్షణ అలా పాదుకుంటూ వచ్చింది. శ్రద్ధతోపాటు, తీరికా అందుకు అవకాశమిచ్చింది. పత్రికల వంటి ఆధునిక మాధ్యమాలలో స్థలకాల పరిమితులు ఆ క్రమశిక్షణను కొంత పలుచన చేసినా,గ్రంథముద్రణ ఆ లోటును చాలావరకూ పూరించగలిగింది. అదే సామాజిక మాధ్యమాలకు వస్తే, భావప్రకటన అనూహ్యమైన ప్రవాహవేగాన్ని తెచ్చుకోవడంతో ఆ క్రమశిక్షణ గణనీయంగా కొడి గట్టడం చూస్తున్నాం. వాటిలో అణువు నుంచి బ్రహ్మాండం వరకూ చర్చకు రాని అంశమే ఉండదు. కాకపోతే... లోతైన అధ్యయనమూ, అవగాహన, బహుముఖ పరిశీలనలకు బదులు రెండు, మూడు వాక్యాల అలవోక వ్యాఖ్యలకూ, పాక్షిక తీర్మానాలకూ, అపరిపక్వ నిర్ధారణలకూ అవి పరిమితమవు తున్నాయి. సహజ మేధలో తప్పిన ఆ క్రమశిక్షణను కృత్రిమమేధ అందిపుచ్చుకుంటున్నందుకు సంతోషించాలా, సహజ మేధ మొద్దుబారుతున్నందుకు విచారించాలా?! సామాజిక మాధ్యమాలు భావప్రకటనను అందరికీ అందుబాటులోకి తేవడం గొప్ప మేలే కానీబీ సహజ మేధకు అది చేస్తున్న కీడు సంగతేమిటి? ఎలక్ట్రానిక్ మీడియా సహా అధునాతన మాధ్యమాలు ప్రజాస్వామికమైన చర్చనూ, అధ్యయనాన్నీ పలుచన చేస్తున్న తీరును నీల్ పోస్ట్‌మన్ అనే అమెరికన్ రచయిత ఎప్పుడో నలభై ఏళ్ల క్రితమే ఎత్తిచూపాడు. అబ్రహాం లింకన్ కాలం నుంచీ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో గంటల తరబడి ఎంత కూలంకషంగా వాగ్వాదాలు జరిగేవోబీ ఎలక్ట్రానిక్ మీడియా వచ్చాక వాటి సమయం ఎలా హరించుకుపోయిందో 'ఎమ్యూజింగ్ అవర్ సెల్వ్స్ టు డెత్' అనే పుస్తకంలో ఆయన వివరిస్తాడు. ఆయన ప్రభావం మరెందరి మీదో పడి ప్రచార మాధ్యమాలు సహా అత్యాధునిక సాంకేతిక విజ్ఞాన దుష్ప్రభావాల వైపు చూపు మళ్లించింది. ఆ క్రమంలోనే క్రిస్ హెడ్జెస్ అనే అమెరికా రచయిత 'ఎంపైర్ ఆఫ్ ఇల్యూజన్' అనే పుస్తకం వెలువరించాడు. మనం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరం తోసుకువచ్చిందా?!

# ఈ నగరాలకు ఏమైంది...



'అది ఒక వైభవోజ్వల మహాయుగం- వల్లకాటి అధ్వాన్న శకం, వెల్లివిరిసిన విజ్ఞానం- బ్రహ్మజెముడులా అజ్ఞానం, భక్తి విశ్వాసాల పరమపరిధవం- పరమ పాషండాల ప్రల్లద కల్లోలం, స్వర్గానికి రాచబాట పుచ్చుకున్న జనం- నడుస్తున్నారు నరకానికి సూటిగా, అరుస్తున్నారు అధికార కంఠాలు, అంతా అమోఘంగా వుందని' అంటూ ఫ్రెంచి విప్లవం సమయంలో రెండు మహానగరాల స్థితిగతులను చార్లెస్ డికెన్స్ 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' (రెండు మహానగరాలు) నవలలో కవితాత్మకంగా వర్ణిస్తాడు. 'భారతదేశంలోని మహానగరాల నేటి దుస్థితి నాటి పరిస్థితికి ఏమాత్రం తీసిపోదు' అంటారు ఈ నవలను అనువదించిన తెన్నేటిసూరి. ఎప్పుడు వర్షం పడినా చెన్నై నగరం చెరువైపోతుంది. హైదరాబాద్‌లో వచ్చే కుండపోత వర్షంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిల్చిపోతుంది. వాయుకాలుష్యంతో ఢిల్లీ అతలాకుతలం అవుతున్నది. ప్రతిసారీ ముంబైలో వచ్చే వరదలకు జనజీవనం స్థంభించిపోతుంది. ఇటీవల వచ్చిన వరదలతో విజయవాడ కూడా ఈ జాబితాలో చేరింది. ఎక్కడైనా నగరాల విస్తరణ, పురోగమనం అక్కడి అసంఖ్యాక శ్రామికులు చెల్లించే జీవన మూల్యాల ఫలితమే. ఈ నగరాలే మానవ నాగరికతా వికాసాన్ని కాలగమనంలో ఆయా దశల్లో ప్రతిఫలిస్తాయి. మరికొన్ని కాలానికి సాక్షిగా నిలిచాయి. మహానగరాల జీవితం- ఆ దేశపు చరిత్ర సంస్కృతితో పెనవేసుకొని వుంటుంది. అలాంటి మహానగరాల్లో దేశరాజధాని ఢిల్లీ సహా కలకత్తా, ముంబాయి, బెంగళూరు, చైన్నై, హైదరాబాద్ వంటివి చాలానే వున్నాయి. ఈ మహానగరాల చరిత్ర, కీర్తి పేరుకు మాత్రమే ఇక్కడి జీవనం మహానరకం. ఈ నగరాలను విశ్వనగరాలుగా తీర్చిదిద్దాలనుకుంటున్నాయి మన ప్రభుత్వాలు. కానీ, చిన్నపాటి వర్షాలను, ఓ మోస్తరు ఎండలను కూడా తట్టుకోలేక విశ్వగురువుల కలలు గాలిబుడగల్లా పేలిపోతున్నాయి. మ్యాన్‌హోల్స్ నోళ్లు తెరుస్తున్నాయి. కొన్ని నగరాల్లో పడవలు వాడాల్సివస్తోంది. సంపన్నుల విలాసవంతమైన భవనాలు కూడా నీళ్లలో చిక్కుకుంటున్నాయి. అసలు ఈ మహానగరాలకు ఏమైంది? ఎందుకిలాంటి పరిస్థితి ఏర్పడుతోంది? మహానగరాలు అనగానే మనకు గుర్తొచ్చేది ఆకాశాన్నంటే భవనాలు, అపార్ట్‌మెంట్‌లు, కాంక్రీట్ రోడ్లు. 'ఇతిహాసపు చీకటికోణం/ అట్టడుగునపడి కాన్పించని/ కథలన్నీ కావాలిప్పుడు/ దాచేస్తే దాగని సత్యం' అంటారు శ్రీశ్రీ. చెరువులు, చెట్లు, అడవులు, వాగులు, వంకలు ఆక్రమణల పాలవుతున్నాయి. అడవుల్లో వుండాల్సిన జంతువులు జనవాసాల్లోకి చొరబడుతున్నాయి. కుండపోత వర్షాలు, భరించలేని ఎండలు సర్వసాధారణం అయిపోయాయి. ప్రకృతి విపత్తుకి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పర్యావరణవేత్తలు అంటున్నారు. అయినా, ప్రకృతిని ప్రకృతిలా వుండనీయడంలేదు. నగరీకరణ, సుందరీకరణ పేరుతో ప్రకృతి సహజత్వం విధ్వంసమౌతోంది. ఇప్పటికీ ఈ మహానగరాల్లో దశాబ్దాల నాటి డ్రైనేజీ వ్యవస్థే కొనసాగుతోంది. వేసవిలో చెమట్లుకారే రద్దీ, వానాకాలంలో ఒళ్లంతా బురద పూసే నీటి గుంటలు తప్ప పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక వసతుల్లో మార్పులు చోటుచేసుకోడంలేదు. 'నా నగరాన్ని మహాసముద్రంలో చేపల్లా నిండిపోనీ జనంతో' అంటాడు కులీ కుతుబ్‌షా నాలుగు శతాబ్దాల మహానగరం హైదరాబాద్ నుద్దేశించి. పరిధిని మించి పెరిగిన జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేక ఇప్పుడు తలబాదుకుంటున్నారు. మిగతా నగరాల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఏమీ లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో బహిరంగంగా చెత్తవేయడం నేరం. కానీ, మన దేశంలో పట్టించుకునే నాధుడే లేడు. 'మహానగరాన్ని నిర్మించిన/ నిర్మిస్తున్న మనుష్యుల/ మమతలు తినేసిన ఉప్పుగాలి/ అంతశ్చైతన్యాన్ని అంతం చేసి నవ్వుకున్న నగరం/ పెరుగుతూంది/ నిశ్చయంగా విస్తరిస్తూంది' అంటారు కవి నిఖిలేశ్వర్. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులు చెరపట్టకుండా కాపాడుకోవాలి. అప్పుడే మన మహానగరాలు విశ్వనగరాలుగా శిరమెత్తుతాయి.

# ఆకలి సూచీ - పొంచి వున్న ప్రమాదం



అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సర కాలంలో పేదరిక స్థాయిని నిర్ధారించటానికి, ఆకలి తీరు తెన్నులు కొలవడానికి ప్రపంచ ఆకలి సూచీ (జి.హెచ్.ఐ) ఒక ముఖ్యమైన ప్రామాణికంగా పరిగణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ఈ నివేదిక రూపొందిస్తారు. ఆహారం సరిపడినంతగా దొరకకపోవడం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్), 5 సంవత్సరాలలోపు పిల్లలలో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం (చైల్డ్ స్టంటింగ్), 5 సంవత్సరాల లోపు పిల్లలలో తీవ్రమైన పోషకాహార లేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవడం (చైల్డ్ వేస్టింగ్), 5 సంవత్సరాలలోపు వారిలో పోషకాహార లేమి వలన, అనారోగ్యకర వాతావరణం వలన జరుగుతున్న శిశు మరణాలు వంటి నాలుగు కీలక సూచికలను కొలమానంగా తీసుకుని 'ప్రపంచ ఆకలి సూచీ'ని లెక్కిస్తారు. 127 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 27.3 హంగర్ స్కోరుతో భారతదేశం 105వ స్థానంలో నిలిచింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకర స్థాయిలో ఉన్న 41 దేశాల జాబితాలో భారతదేశం చేరటం శోచనీయం. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత ఉగాండా, మొజాంబిక్, జింబాబ్వే, పాకిస్తాన్, నైజీరియా, సూడాన్, జాంబియా వంటి 22 దేశాలు మాత్రమే ఉండడం గమనార్హం. భారత దేశానికి పొరుగు దేశాలైన చైనా (4), శ్రీలంక (56), నేపాల్ (68), బంగ్లాదేశ్ (84) ర్యాంకులతో మనకంటే ముందు నిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 36 దేశాలు అత్యంత ప్రమాదకర స్థాయిలోను, 6 దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-2021కి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వేస్టింగ్ 19.3 శాతంగా, చైల్డ్ స్టంటింగ్ 35.5 శాతంగా ఉంది. ఎస్.ఒ.ఎఫ్.ఐ 2023 నివేదిక కూడా భారతదేశంలో 24 కోట్ల మంది ప్రజలు పోషకాహార లేమితో ఉన్నారని తెల్పింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక-2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. 'పోషణ్', 'ప్రధాన మంత్రి మాతృ వందన యోజన', 'జాతీయ ఆహార భద్రతా చట్టం', 'మధ్యాహ్న భోజన పథకం', 'ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' వంటి వివిధ పథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషణను పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. అయితే ఈ ప్రచారార్భాటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశ స్థానం బహిర్గతం చేసింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవడం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలు. దీనిని పాలకులు గమనించి, సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించాల్సిన సమయమిది.

